www.vishalabharati.com
epaper:vishalabharati.com

ఆదివారం, హైదరాబాద్
17 సెప్టెంబర్ 2023
సంపుటి:1 సంచిక:345

# విశాల భారతి

తెలుగు దినపత్రిక






www.vishalabharati.com
epaper:vishalabharati.com

ఆదివారం, హైదరాబాద్
17 సెప్టెంబర్ 2023
సంపుటి:1 సంచిక:345

# విశాల భారతి

తెలుగు దినపత్రిక








www.vishalabharati.com
epaper:vishalabharati.com

ఆదివారం, హైదరాబాద్
17 సెప్టెంబర్ 2023
సంపుటి:1 సంచిక:345

# విశాల భారతి

తెలుగు దినపత్రిక



# గెలుపే 'సీడబ్ల్యూసీ' టార్గెట్!

## హైదరాబాద్‌లో 'హస్తం' హైకమాండ్

- తొలిరోజు సక్సెస్‌ఫుల్‌గా ముగిసిన మీటింగ్
- అసెంబ్లీ ఎన్నికల ఎజెండాపై విస్తృత చర్చ
- 14 తీర్మానాలకు సీడబ్ల్యూసీ ఆమోదం
- ప్రధాని మోదీ విధానాలపై నేతల ఫైర్
- సంస్థలను, వ్యవస్థలను విధ్వంసం చేస్తున్నారని ఆగ్రహం
- ఇవాళ తుక్కుగూడ వేదికగా 'విజయభేరి' సభ

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

రాష్ట్ర రాజధాని హైదరాబాద్ వేదికగా కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) సమావేశాలు శనివారం ప్రారంభమయ్యాయి. ఈ సమావేశాలు రెండు రోజుల పాటు జరగనున్నాయి. తొలి రోజు సమావేశం తాజ్‌కృష్ణా హోటల్‌లో శనివారం ప్రారంభమైంది. అంతకుముందు సీడబ్లూసీ సమావేశం ప్రారంభాని కి ముందు కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో సీడబ్లూసీ సభ్యులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు. సీడబ్ల్యూసీ సమావేశాలకు హాజరవుతున్న కాంగ్రెస్ అగ్రనేతలకు కళాకారులు తమ నృత్యాలతో స్వాగతం పలికారు. ఈ సమావేశాలకు కాంగ్రెస్ అగ్ర నాయకత్వం అంతా కదలి వచ్చింది.

**తొలిరోజు సమావేశాల్లో కీలక నిర్ణయాలు**

తొలి రోజు జరిగిన సమావేశాల్లో పలు కీలక అంశాలపై నేతలు చర్చించారు. ఈ సమావేశంలో ఈ ఏడాది జరగనున్న ఐదు రాష్ట్రాల ఎన్నికలు జరగనున్నాయి. రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, తెలంగాణ, మిజోరాం రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు జరగనుండగా వాటిపై అగ్ర నేతలు చర్చించినున్నట్లు సమాచారం. రాష్ట్రంలో ఎన్నికల టైం దగ్గరపడడంతో అందుకు హైదరాబాద్‌ను సీడబ్ల్యూసీ సమావేశాలకు కాంగ్రెస్ ప్రతిష్టాత్మకంగా తీసుకున్నది. వాటితో పాటు 2024 లోక్ సభ ఎన్నికలు, మణిపూర్ అల్లర్ల ఘటన, ఇండియా పేరు మార్పు, చైనా సరిహద్దు వివాదం వంటి అంశాలపై చర్చించినట్లు తెలుస్తోంది. పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంపైనా చర్చించినట్టు సమాచారం.

**జమిలికి కాంగ్రెస్ వ్యతిరేకం**

ముసాయిదా తీర్మానాలపై చర్చ జరిగిందని కేంద్ర మాజీ మంత్రి చిదంబరం చెప్పారు. రాజకీయ, ఆర్థిక పరిస్థితులు, భద్రతా సవాళ్లకు సంబంధించి స్థూలంగా ముసాయిదా తీర్మానంలో ప్రస్తావించినట్లు చెప్పారు. దేశంలో రాజ్యాంగ, ఫెడరల్ వ్యవస్థలు బలహీనపడుతున్నాయని, రాష్ట్రాల ఆదాయం గణనీయంగా తగ్గిపోయినట్లు, రాష్ట్రాల బాధ్యతలను నెరవేర్చటంలో అడ్డంకులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. కర్ణాటకలో బియ్యం పంపిణీకి సంబంధించి హామీ నెరవేరకుండా ఎఫ్‌సీఐకి ఆదేశాలు అందాయన్నారు. హిమాచల్ ప్రదేశ్‌లో ప్రకృతి వైపరీత్యం

..మిగతా | 4 | లో

### ఖర్గే సమక్షంలో పార్టీలో చేరిన తుమ్మల

**మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కాంగ్రెస్ పార్టీలో చేరారు. హైదరాబాద్ చేరుకున్న ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి సహా ముఖ్య నేతలు పాల్గొన్నారు. తుమ్మల బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశారు. ఈ మేరకు ఆయన తన రాజీనామా లేఖను సీఎం కేసీఆర్‌కు పంపించారు.**



## తలకాయలు తీస్తాం జాగ్రత్త

- కులరాజకీయాలు చేస్తే ఊరుకోం
- మా లీడర్లపై తప్పుడు కేసులు పెడతారా?
- పోలీసులు ప్రజల ఆస్తులకు కాపలా ఉండాలి
- జనసేన అధినేత పవన్ కల్యాణ్

**విశాలభారతి, ఏపీ బ్యూరో:**

కుల రాజకీయాలకు ఏపీలో అధికారులు వత్తాసు పలుకుతున్నారని మండిపడ్డారు పవన్ కల్యాణ్. జనసేన విస్తృత స్థాయి సమావేశం తర్వాత ఆయన, అధికారులపై విమర్శలతో విరుచుకుపడ్డారు. ఐఏఎస్, ఐపీఎస్ చదువుకున్న అధికారులు తమ నాయకులపై తప్పుడు కేసులు పెడుతున్నారని అన్నారు. కేసులు పెడితే భయపడిపోతామా అని ప్రశ్నించారు. అధికారులకు

..మిగతా | 4 | లో

## తెలంగాణ వజ్రపు తునక

### మరో మూడు ప్రాజెక్టులు పూర్తయితే మనకు తిరుగులేదు

- పాలమూరు ఎంపీగానే తెలంగాణ సాధించా
- పాలమూరు ఎత్తిపోతల పథకం ప్రారంభం
- ఇంటిదొంగలే ప్రాణ గండంలా మారారు
- సీఎం కేసీఆర్



**విశాలభారతి, నాగర్ కర్నూల్:**

మహబూబ్ నగర్, రంగారెడ్డి, నల్గొండ, వికారాబాద్ జిల్లా చరిత్ర సువర్ణ అక్షరాలతో లిఖించాలన్నారు తెలంగాణ సీఎం కేసీఆర్. కొల్లాపూర్ సింగోటం చౌరస్తాలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో కేసీఆర్ మాట్లాడుతూ.. పాలమూరు బిడ్డ అంటే హైదరాబాద్ లో అడ్డా

..మిగతా | 4 | లో



## కేసీఆర్ చరిత్ర తెలియదా..?

### 80 వేల పుస్తకాలు చదివావు కదా..

- విమోచన దినోత్సవం ఎందుకు చేయడం లేదు
- కాంగ్రెస్, బీఆర్ఎస్ ఓటు బ్యాంకు రాజకీయాలు
- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి
- పరేడ్ గ్రౌండ్స్ లో సభ ఏర్పాట్ల పరిశీలన

వివరాలు | 4 | లో



## కేసీఆర్‌వెంట ఉద్యమ ద్రోహులే ఉన్నారు..

- తెలంగాణ ఉద్యమకారులంతా కాంగ్రెస్‌లో చేరండి
- కాంగ్రెస్ పార్టీలో చేరిన బీజేపీ నేత జిట్టా బాలకృష్ణారెడ్డి
- 'హస్తం' కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన కోమటిరెడ్డి
- సీఎంకు చింతమడక మీద ఉన్న ప్రేమ నల్లగొండ మీద ఎందుకు లేదని ప్రశ్న
- మూసీ నీటితో ఉమ్మడి నల్లగొండ ప్రజలు సతమతమవుతున్నారని ఆవేదన
- తెలంగాణ దేవత సోనియా గాంధీకి ఘనస్వాగతం పలకాలని పిలుపు

4



# కేసీఆర్ చరిత్ర తెలియదా..?

**విశాలభారతి, హైదరాబాద్:**

ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ చరిత్ర తెలియదా? అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రశ్నించారు. 80 వేల పుస్తకాలు చదివిన కేసీఆర్ చరిత్రను విస్మరిస్తున్నారని ఫైర్ అయ్యారు. తెలంగాణ విమోచన దినోత్సవం రోజున సీడబ్ల్యూసీ సమావేశాన్నిఎందుకు ఏర్పాటు చేశారని కాంగ్రెస్ నేతలను తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. శనివారం నాడు సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో కేంద్రం ఆధ్వర్యంలో రేపు జరగనున్న..విమోచన దినోత్సవ వేడుకల ఏర్పాట్లను పరిశీలించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా కేంద్ర హోంమంత్రి అమిత్‌షా హాజరుకానున్నారు. రాత్రికే బీజేపీ అగ్రనేత అమిత్‌షా హైదరాబాద్‌కు చేరుకోనున్నారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. "తెలంగాణ చరిత్రను ప్రజలకు తెలియకుండా చేయాలన్నదే కాంగ్రెస్ లక్ష్యమా..?భాగ్యలక్ష్మి టెంపుల్ వద్ద కాంగ్రెస్ నాయకులందరూ రక్తం కారే విధంగా ముక్కు నేలకు రాసి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. విమోచన దినోత్సవం జాతీయ సమైక్యత దినోత్సవం ఎలా అవుతుందో తెలంగాణ సీఎం కేసీఆర్ చెప్పాలి. జాతీయ సమైక్యత దినోత్సవం అని పేరు ఎలా పెడుతారు. 80 వేలకు పైగా పుస్తకాలు చదివిన కేసీఆర్ జాతీయ సమైక్యత దినోత్సవం పైన బహిరంగ చర్చకు రావాలని కిషన్‌రెడ్డి సవాల్ విసిరారు. కేంద్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించే తెలంగాణ విమోచన దినోత్సవాన్ని బీజేపీ కార్యక్రమంగా పోలీసులు చిత్రీకరించడాన్ని తీవ్రంగా ఖండించారు.బీజేపీ కార్యక్రమం అంటూ సర్క్యులర్ విడుదల చేసిన పోలీస్ అధికారుల పైన కేంద్ర ప్రభుత్వం సీరియస్‌గా పరిగణిస్తుంది'' అని కిషన్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# తలకాయలు తీస్తాం జాగ్రత్త

**మొదటిపేజీ తరువాయి**

సిగ్గుండాలి, అధికారులు సిగ్గుపడాలి అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు పవన్. అధికారులు ప్రజలకు రక్షణగా ఉండాలని, ప్రజల ఆస్తులకు కాపలాగా ఉండాలి కానీ.. అధికారంలో ఉన్నవారికి వత్తాసు పలకడమేంటన్నారు. ప్రజలకు కోపం వస్తే చేతులతో కొట్టి చంపేస్తారని హెచ్చరించారు పవన్.

**తలకాయలు తీసేస్తాం జాగ్రత్త..**

రాజ్యాంగంలో ఉన్నదేంటి, మీరు చేస్తున్నదేంటి అంటూ అధికారులపై విరుచుకుపడ్డారు పవన్. మా నేలమీదకొస్తామంటే మమ్మల్ని ఆపుతారా..? మీరేమైనా పైనుంచి దిగొచ్చారా..? తలకాయలు ఎగరేయొద్దు, తలకాయలు తీసేస్తాం జాగ్రత్త.. అంటూ హెచ్చరించారు. దక్షయజ్ఞంలో వీరభద్రుడు ఎలా తలల్ని విసిరేసి కొట్టాడో అలా కొట్టేస్తామని, వినమ్రతతో ఉండే తలలు వాటి స్థానంలో పెడతామన్నారు. తనను హోటల్ లో ఉండనీయరని, ర్యాలీలు చేయనీయరని, కనీసం తన రాష్ట్రానికి వస్తానన్నా రానీయడం లేదని, ఇదెక్కడి న్యాయం అన్నారు పవన్.

**నువ్వెంత, నీ బతుకెంత..?**

సీఎం జగన్ పై కూడా తీవ్ర స్థాయిలో మండిపడ్డారు పవన్. నువ్వెంత..? నీ బతుకెంత..? నీ స్థాయి ఎంత..? అని ప్రశ్నించారు. జగన్ మానసిక పరిస్థితి బాగోలేదని చెప్పారు పవన్. మానసిక అనారోగ్యంతో బాధపడే వ్యక్తి చేతుల్లో ఏపీని పెట్టకూడదని, వైసీపీ వాళ్లు కూడా ఈ విషయంలో ఆలోచించాలని, ఆయనకు పిచ్చి ఉందని, ఆయన చేతిలో పార్టీని పెట్టొద్దని హెచ్చరించారు. జగన్.. గడాఫీ, సద్దాంహుస్సేన్ లాంటివాడన్నారు. రాష్ట్రంలో హింస ఎక్కువైందని, పీడన ఎక్కువైందని, దానికి చరమగీతం పాడాల్సిన సమయం వచ్చిందన్నారు. బీజేపీ, జనసేన మైత్రిని సద్వినియోగం చేసుకోలేకపోయామని అన్నారు పవన్. 2024 ఎన్నికల్లో జనసేన బలమైన శక్తిగా ఎదుగుతుందని, అసెంబ్లీలో బలమైన స్థానంలో ఉంటుందన్నారు. ఆ వ్యూహాలన్నీ తనకు వదిలేయాలన్నారు పవన్.



# తెలంగాణ వజ్రపు తునక

**మొదటిపేజీ తరువాయి**

మీద వలస కూలి. నేడు బెంగాల్, ఉత్తరప్రదేశ్, కర్ణాటక నుంచి కూలీలను తెచ్చి వ్యవసాయం చేయిస్తున్నాడు పాలమూరు రైతు అని పేర్కొన్నారు. తెలంగాణ వస్తేనే దరిద్రం మాయమవుతుందని, నీళ్లు, హక్కులు, నిధులు, ఉద్యోగులు వస్తాయని గతంలో పలుమార్లు ప్రస్తావించినట్లు గుర్తుచేశారు. మహబూబ్ నగర్ ఎంపీగానే తాను తెలంగాణ రాష్ట్రాన్ని సాధించానని చెప్పారు.

తెలంగాణలో మనకు రావాల్సిన వాటాలు చూసి 3 పెద్ద ప్రాజెక్టులు.. గోదావరిపై 2 కాళేశ్వరం, ఖమ్మంలో సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్టు.. పాలమూరులో పాలమూరు ఎత్తిపోతల ప్రాజెక్టు.. ఈ మూడు పూర్తయితే దేశంలోనే తెలంగాణ వజ్రం తునకలాగ అందరికీ అన్నం పెట్టేలా మారుతుందన్నారు. ఎన్ని ఆటంకాలు ఎదురైనా కాళేశ్వరం పూర్తి చేసుకున్నాం, సీతారామ ప్రాజెక్టు త్వరలో పూర్తవుతుంది. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల మూడు నాలుగేళ్ల కిందటే పూర్తి కావాల్సి ఉన్నా.. స్థానిక రాజకీయ నాయకులు అడగని కారణంగా నీళ్లు రాలేదని, ప్రాజెక్టు పూర్తి కాలేదన్నారు.

బచావత్ ట్రైబ్యూనల్ తీర్పు సమయంలో తెలంగాణ వాళ్లు మహబూబ్ నగర్ కు నీళ్లు అడగలేదని జడ్జీలే.. 17 టీఎంసీలతో జూరాల ప్రాజెక్టు అనుమతి ఇచ్చారు. మహబూబ్ నగర్ ఏపీలో కలవకుండా ఉండే బాగుపడి ఉండేదని సుప్రీంకోర్టు జడ్జి బచావత్ జూరాల ప్రాజెక్టు ఇచ్చారని గుర్తుచేశారు. 1981 వరకు జూరాలను పట్టించుకోలేదని, కానీ అప్పుడు అంజయ్య సీఎంగా శంకుస్థాపన చేశారన్నారు. 2001లో గులాబీ జెండా ఎగిరిన తరువాత మహబూబ్ నగర్ మీటింగ్ లో గర్జించానన్నారు. చంద్రబాబు నువ్వు దత్తత తీసుకున్నావు, పాలమూరును ఎందుకు అభివృద్ధి చేయలేదని ప్రశ్నించారు. తాను నిలదీయడంతో అప్పటికప్పుడు కర్ణాటక ప్రాజెక్టుకు డబ్బులు కడితే, జూరాల ప్రాజెక్టు పనులు మొదలయ్యాయని చెప్పారు.

రాజోలిబండ డైవర్షన్ స్కీమ్ 1954లో అయిన ప్రాజెక్టు. తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ జోగులాంబ అమ్మవారిని దర్శించుకుని తొలి పాదయాత్ర అలంపూర్ నుంచి గద్వాల వరకు పాదయాత్ర చేసినట్లు గుర్తుచేశారు. కేసీఆర్ ఒత్తిడికి రాజోలిబండ తూములు మూసేస్తే బాంబులు పెట్టి బద్దలుకొడతామని రాయలసీమ నేతలు హెచ్చరించారు. కేసీ కెనాల్ కు నీళ్లు ఇచ్చే సుంకేసుల ప్రాజెక్టు మీద ఉండి.. బైరెడ్డి రాజశేఖరరెడ్డి దేవుడు నీకు 6 చేతులు ఏమైనా ఇచ్చాడా.. ఆర్డీఎస్ తూములు నువ్వు బద్దలుకొట్టడం కాదు, అక్కడ ఎవరైనా అడుగు పెడితే సుంకేసుల బ్యారేజీని 100 బాంబులు పెట్టి పేల్చేస్తా అని వార్నింగ్ ఇచ్చినట్లు గుర్తుచేశారు.

మహబూబ్ నగర్ జిల్లాలో తన వ్యాఖ్యలపై ఆరా తీయగా.. పాలమూరులో నేను చేసిన వ్యాఖ్యలు సరైనవేనని ప్రజలు సంతోషించారని రిపోర్ట్ వచ్చిందన్నారు. ఇంటి దొంగలే మనకు ప్రాణ గండంగా మారారని, ప్రాజెక్టును, ఇక్కడి వారికి నీళ్లను అడ్డుకున్నారని ఆరోపించారు. పదవులు, పైరవీల భయానికి నోరు ఎత్తడం లేదని ప్రశ్నిస్తే.. నీళ్లు కింద ఉన్నాయని మనం గడ్డమీద ఉన్నామని నేతలు చెప్పారు. అయితే మీ మెదడు మోకాళ్లలో ఉందని గట్టిగా బదులిచ్చానని, ఆరోజు అలా మాట్లాడిన నేతలు ఇంకా బతికే ఉన్నారని చెప్పారు. ఈరోజు నీళ్లు పారుతుంటే ప్రజలు పులకించిపోయారు. కాలువలు పూర్తికావాలి, మహబూబ్ నగర్ తో పాటు రంగారెడ్డి, వికారాబాద్, నల్గొండ జిల్లాల్లోని పలు నియోజకవర్గాలకు దీని ద్వారా నీళ్లు రావాలని ఆకాంక్షించారు.

# కేసీఆర్ వెంట ఉద్యమ ద్రోహులే ఉన్నారు..

- తెలంగాణ ఉద్యమకారులంతా కాంగ్రెస్‌లో చేరండి
- కాంగ్రెస్ పార్టీలో చేరిన బీజేపీ నేత జిట్టా బాలకృష్ణారెడ్డి
- 'హస్తం' కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన కోమటిరెడ్డి
- సీఎంకు చింతమడక మీద ఉన్న ప్రేమ నల్లగొండ మీద ఎందుకు లేదని ప్రశ్న
- మూసీ నీటితో ఉమ్మడి నల్లగొండ ప్రజలు సతమతమవుతున్నారని ఆవేదన
- తెలంగాణ దేవత సోనియా గాంధీకి ఘనస్వాగతం పలకాలని పిలుపు





**విశాల భారతి, స్టేట్‌బ్యూరో :** కేసీఆర్ ను గద్దెదించేందుకు ఇతర పార్టీల్లో ఉన్న తెలంగాణ ఉద్యమకారులంతా కాంగ్రెస్ లోకి రావాలని ఆ పార్టీ సీనియర్ నేత, నల్గొండ ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కోరారు. ఇటీవల బీజేపీ బహిష్కరణకు గురైన జిట్టా బాలకృష్ణారెడ్డి.. వెంకట్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఆయనకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి మాట్లాడుతూ ఉద్యమకారుడైన బాలకృష్ణారెడ్డి గౌరవం తగ్గకుండా పార్టీలో ప్రాధాన్యం ఉంటుందని చెప్పారు. నాడు ఎన్నో త్యాగాలు చేసిన ఉద్యమకారులను కేసీఆర్ బయటికి పంపి, తెలంగాణ ద్రోహులను చేరదీశారని కోమటిరెడ్డి ఆరోపించారు. టీఆర్ఎస్ పార్టీ పెట్టినప్పుడు కేసీఆర్ వెంట ఉన్న కొద్ది మందిలో జిట్టా ఒకరని చెప్పారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో 12 సీట్లు గెలుస్తామని వెంకట్‌రెడ్డి ఈ సందర్భంగా ధీమా వ్యక్తం చేశారు.

తెలంగాణ ఇచ్చిన దేవత సోనియా గాంధీ హైదరాబాద్‌కు వచ్చారని, ఆమెకు ఘనంగా స్వాగతం పలుకుతామన్నారు. సమరభేరి సభకు తెలంగాణ ప్రజలు పదిలక్షలకు పైగా తరలివస్తారని సమాచారం ఉందన్నారు. తెలంగాణలో కేసీఆర్ పతనం మొదలైందని, ఎన్ని హామీలు ఇచ్చినా ఆయనకు ఓటమి తప్పదు అని కోమటిరెడ్డి హెచ్చరించారు. అప్పుల పాలైన తెలంగాణ రాష్ట్రాన్ని బాగుచేసుకునే బాధ్యత అందరిపై ఉందన్నారు. రాష్ట్రంలో బీజేపీ లేదు.. బీఆర్ఎస్‌ఓడిపోబోతుంది. కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. మంత్రి కేటీఆర్ కు ఏం తెలుసు? తెలంగాణ ఉద్యమం గురించి అసలు కేటీఆర్ అప్పుడు ఎక్కడున్నాడంటూ ఆయన ప్రశ్నించారు. నల్గొండ జిల్లా ప్రజలు ఫ్లోరైడ్ సమస్యతో ఇబ్బంది పడుతున్నారని ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. మూసీ ప్రక్షాళన ఏమైంది? చింతమడకల్లో ఇంటికి రూ.10 లక్షలు ఇస్తావు మరి ఇతర గ్రామాల ప్రజలకు ఎందుకు ఇయ్యవు ? అని ఆయన ప్రశ్నించారు. నేడు సమర భేరి సభలో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రాగానే ఏం చేసేది.. చేయబోయేది.. చెప్తామన్నారు. 'కేసీఆర్‌తెలంగాణ ద్రోహులను మంత్రివర్గంలో పెట్టుకున్నావు.. 90 రోజుల్లో టీఆర్ఎస్ నేతలు ఎక్కడికి పోతారో చూద్దాం.. 'ఇంటికి పోతారా.. జైలుకు పోతారా' అని వెంకట్ రెడ్డి ఎద్దేవా చేశారు. ఒకటో తారీకు జీతం ఇయ్యని కేసీఆర్‌సర్కార్‌తెలంగాణ ప్రజలకు అవసరమా? అంటూ ఆయన ప్రశ్నించారు. రాష్ట్రం కోసం 1200 మంది చనిపోతే ఎంతమందికి ఉద్యోగాలు ఇచ్చావని కేసీఆర్‌ను ప్రశ్నించారు. కాంగ్రెస్‌పార్టీ మేము అధికారంలోకి వచ్చాక అన్నీ రంగాలను డెవలప్‌చేస్తామని ఆయన చెప్పారు.

**సోనియా గాంధీకి ఘన స్వాగతం**

సీడబ్ల్యూసీ సమావేశాల కోసం తెలంగాణ కి విచ్చేసిన తెలంగాణ తల్లి సోనియాగాంధీ, కాంగ్రెస్ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ ,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే గారికి...రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ లో పార్టీ స్టార్‌క్యాంపెయినర్, ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పుష్పగుచ్ఛంతో సాదర స్వాగతం పలికారు. కోమటిరెడ్డి కాలు చీలమండ గాయమై ఇబ్బంది పడుతుండగా కాసేపు ఆయనతో మాట్లాడి గాయం గురించి వాకబు చేశారు.



# కక్షలకు కాలమే సమాధానం చెబుతుంది

- ఎంత వేధించినా టీడీపీ గెలుపు తథ్యం
- నాలుగో రోజు 'బాబుతో నేను'దీక్షల్లో తెలుగుదేశం పార్టీ శ్రేణులు
- రాజమండ్రిలో పాల్గొన్న బ్రహ్మణి, భువనేశ్వరి

**విశాలభారతి, ఏపీ బ్యూరో:** జగన్ రెడ్డి నియంత పాలనను, కక్షా రాజకీయాలను కాలగర్భంలో కలిపేసే రోజు దగ్గర్లోనే ఉందని తెలుగుదేశం పార్టీ శ్రేణులు పేర్కొన్నాయి. స్కిల్ డెవలప్మెంట్ వ్యవహారంలో ఎలాంటి అక్రమాలు లేకపోయినా తప్పుడు కేసులు పెట్టి చంద్రబాబుని ఇబ్బంది పెట్టాలని ప్రయత్నిస్తున్నారు. జగన్ రెడ్డి ఈ రోజు చేపట్టే ప్రతి చర్యకు కాలం ప్రతీకారం తీర్చుకోబోతోంది. జగన్ రెడ్డిని మించిన నియంతలు కాలగర్భంలో కలిసిపోయారని గుర్తుంచుకోవాలని హెచ్చరించారు. ఈ మేరకు నారా చంద్రబాబు నాయుడు గారి అక్రమ అరెస్టును నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా నాలుగో రోజు 'బాబుతో నేను' పేరుతో రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. 42 సంవత్సరాలుగా రాజకీయాల్లో నీతి నిజాయితీతో గడిపిన చంద్రబాబుపై అక్రమ కేసు పెట్టడం జగన్ రెడ్డి అరాచక పాలనకు నిదర్శనం అన్నారు. జగన్ రెడ్డి కుట్రలన్నింటినీ చంద్రబాబు ఛేధించుకుంటూ కడిగిన ముత్యంలా బయటకు రాబోతున్నారని పేర్కొన్నారు. ఈ మేరకు రాష్ట్ర వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ శ్రేణులు దేవాలయాల్లో ప్రత్యేక పూలు నిర్వహించారు. బుక్కపట్నం చౌడేశ్వరి అమ్మవారికి మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి పొర్లు దండాలు చేశారు. ప్రకాశం జిల్లా చీరాలకు చెందిన తెలుగు మహిళ నేతలు తలపై పొంగళ్లు పెట్టుకుని వెళ్లి విజయవాడ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో, పేరాల శివాలయంలో, కన్యకా పరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. పొన్నూరు నియోజకవర్గంలోని పెదకాకాని శివాలయంలో పూజలు చేశారు.



**బీఆరెస్ కు షాకిచ్చిన చెన్నూరు మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదేలు**

టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరిన ఓదేలు, మంచిర్యాల జెడ్పీ చైర్ పర్సన్ భాగ్యలక్ష్మి కాంగ్రెస్ లో చేరిన కౌన్సిలర్ శివ కిరణ్, నల్లాల శ్రావణ్, నల్లాల సందీప్, దుర్గం నరేష్, ముజాహిద్, మెరుగు ప్రభాకర్, మహేందర్, తదితరులు.

# తెలంగాణకు ఏమిస్తారు?

- అమిత్ షాకు నిరసన గళం
- హైదరాబాద్ లో వ్యతిరేక పోస్టర్లు

**విశాలభారతి, హైదరాబాద్:** నిజాం పాలన నుంచి భారత పాలనలోకి తెలంగాణ వచ్చిన సందర్భాన్ని గుర్తు చేసుకుంటూ సెప్టెంబర్ 17న జాతీయ సమైక్యతా దినోత్సవం నిర్వహణకు పిలుపునిచ్చింది బీఆర్ఎస్ ప్రభుత్వం. అయితే ఆ రోజుని విమోచన దినోత్సవంగా నిర్వహించాలంటూ బీజేపీ హడావిడి చేయాలనుకుంటోంది. కేంద్ర మంత్రి అమిత్ షాతో హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్స్ లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తున్నారు. అమిత్ షా పర్యటనకు ఏర్పాట్లు జరుగుతున్నవేళ పరేడ్ గ్రౌండ్స్ ప్రహరీ గోడలకు కట్టిన బ్యానర్లు అందర్నీ ఆకట్టుకుంటున్నాయి. బ్యానర్లతో కొంతమంది బీజేపీకి సూటి ప్రశ్నలు సంధిస్తున్నారు. విలీనం, విమోచం, విముక్తి... అంటూ కుస్తీ పడుతున్న బీజేపీ నేతలు సమాధానం చెప్పి తీరాలంటున్నారు.

తెలంగాణ విమోచన దినోత్సవం నిర్వహించబోతున్న బీజేపీ.. ప్రత్యేకంగా తెలంగాణకు ఏం చేస్తుందో చెప్పాలని ప్రశ్నిస్తున్నారు తెలంగాణవాదులు. భారత స్వాతంత్రం తర్వాతే గోవా కూడా దేశంలో అంతర్భాగమైంది. గోవా లిబరేషన్ డే రోజున 300 కోట్ల రూపాయలు ఆ రాష్ట్రానికి కేటాయించారని, మరి తెలంగాణ సంగతేంటని నిలదీస్తున్నారు. తెలంగాణకు కూడా నిధులు ప్రకటిస్తారా అని అడుగుతున్నారు.

# గెలుపే 'సీడబ్ల్యూసీ' టార్గెట్!

**మొదటిపేజీ తరువాయి**





సంభవించినా కేంద్రం సహాయం చేయలేని దుస్థితిలో ఉందని విమర్శలు చేశారు. అటు మాణిపూర్‌లో గడ్డు పరిస్థితులున్నా ప్రధాని మోదీ పర్యటించకపోవటం పూర్తిగా నిరాశపూరితమని మండిపడ్డారు. ఒకే దేశం.. ఒకే ఎన్నిక అంటూ రాజ్యాంగంపై కేంద్ర ప్రభుత్వం దాడిచేస్తోందని ఆరోపించారు. జమిలి ఎన్నికలంటే ప్రజాస్వామ్యంపై దాడి చేయడమేనని.. జమిలి ఎన్నికలకు కాంగ్రెస్ వ్యతిరేకమని స్పష్టం చేశారు. దేశంలో పరిష్కరించాల్సిన సమస్యలు చాలా ఉన్నాయని, వాటిని పక్క దారి పట్టించేందుకే జమిలి ఎన్నికల అంశాన్ని తెరపైకి తెచ్చారని చెప్పారు.

**విజయభేరి బహిరంగ సభ**

ఈ సమావేశాల్లో భాగంగా రెండోరోజు కాంగ్రెస్ భారీ బహిరంగ సభను నిర్వహించేందుకు సిద్ధమైంది. రంగారెడ్డి జిల్లా తుక్కుగూడలో ఇవాళ విజయభేరి సభను నిర్వహించబోతుంది. ఈ సభకు ముఖ్య అతిథిగా అగ్రనేత సోనియాగాంధీ, ఏఐసీసీ చీఫ్ మల్లిఖర్జున ఖర్గే, రాహుల్ గాంధీ హాజరు కానున్నారు. ఈ సభా వేదిక నుంచి 5 గ్యారెంటీ హామీలను సోనియా గాంధీ ప్రకటించనున్నట్లు పీసీసీ గతంలో తెలిపింది. రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియాగాంధీతో కీలకమైన ప్రకటనలు చేయించటం ద్వారా బలమైన సందేశాన్ని ప్రజల్లోకి పంపాలని టీపీసీసీ భావిస్తోంది. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఏం చేస్తామనే విషయానికి సంబంధించి ఐదు ప్రధాన హామీలను ప్రకటించనుంది. ఈ గ్యారంటీలలో ప్రధానంగా తక్కువ ధరకు గ్యాస్ సిలిండర్, రైతు రుణమాఫీ వంటి మరికొన్ని అంశాలపై ప్రత్యేక ఫోకస్ పెట్టినట్టి తెలుస్తోంది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 30 రోజుల లోపు అమలు చేస్తామని తెలంగాణ ప్రజలకు నమ్మకం కలిగించబోతున్నట్టుగా తెలుస్తుంది. ఈ ఐదు రాష్ట్రాల ఎన్నికల విజయంతో మిగతా రాష్ట్రాల్లో కూడా ప్రభావం చూసే విధంగా ఆలోచనలు చేస్తుంది.

**14 తీర్మానాలకు ఆమోదం**

హైదరాబాద్ లో జరిగిన సీడబ్ల్యూసీ మొదటి రోజు సమావేశంలో 14 తీర్మానాలకు ఆమోదం లభించింది. 1.కశ్మీర్ లో చనిపోయిన బలగాల కుటుంబాలకు సంతాపం తెలిపారు. బలగాలు చనిపోతుంటే మోదీ జీ-20 వేడుకల్లో ఉన్నారని ఫైర్ అయ్యారు. 2.మల్లికార్జున ఖర్గే సేవలకు, అలుపెరుగని రాజకీయ పోరాటానికి ప్రశంసలు. 3.భారత్ జోడో యాత్ర వార్షికోత్సవం సందర్భంగా ఆ స్ఫూర్తిని కొనసాగించాలని నిర్ణయం. రాహుల్ పై అనర్హత కక్షసాధింపు, చివరికి న్యాయం గెలిచిందని కామెంట్. 4.మణిపూర్ లో వ్యవస్థల వైఫల్యంపై ఖండన. 5.కులతత్వం, మతత్వం, ప్రాంతీయవాదాలు ఉండొద్దన్న మోదీ మాటలకు భిన్నంగా విద్వేషాన్ని పెంచుతున్నారని ఫైర్. దర్యాప్తు సంస్థల దుర్వినియోగం, ఫెడరల్ వ్యవస్థ విధ్వంసం. 6.కనీస మద్దతు ధర సహా రైతులకు ఇచ్చిన హామీలు తప్పారని తీర్మానం. 7.పెరుగుతున్న నిరుద్యోగంపై ఆందోళన. ఎస్సీ ఎస్టీ ఓబీసీలకు కోటా పరిమితిని పెంచాలని డిమాండ్. 8.కొత్త రాజ్యాంగం, మౌలిక నిర్మాణాన్ని మార్చే ప్రయత్నాలకు వ్యతిరేకం. 9.పార్లమెంటు చర్చలు, నియంత్రణలు వదిలి, దీర్ఘకాల ప్రభావం ఉండే నిర్ణయాలను హడావుడిగా తీసుకుంటున్న తీరును ఖండిస్తూ తీర్మానం. 9 అంశాలు సూచించిన సోనియాకు అభినందన. ఈ సెషన్ లోనే మహిళా బిల్లు పెట్టి పాస్ చేయాలని డిమాండ్. 10.ఆదానీ వ్యవహారంపై జేపీసీ వేయాలని డిమాండ్. 11.ఒకే దేశం ఒకే ఎన్నికలు ఫెడరల్ పై దాడి, విపక్ష రాష్ట్రాలకు డిజాస్టర్ నిధులు ఇవ్వకపోవడంపై ఆగ్రహం. 12.చైనా ఆక్రమణలపై ఖండన. కేంద్రం ధీటుగా వ్యవహరించాలని డిమాండ్. 13.దేశంలో మత, కుల, వర్గ సామరస్య వాతావరణాన్ని నిలబెట్టాలి. ఈ విషయంలో ప్రజలకు అండగా ఉంటాం. 14.విభజన రాజకీయలను వ్యతిరేకిస్తూ సిద్ధాంత, ఎన్నికల విషయాలు సాధించడానికి ఇండియా కూటమి కట్టుబడి ఉంది. వంటి 14 తీర్మాలను సీడబ్ల్యూసీ ఆమోదించింది.



## ప్రభుత్వ పాఠశాలలో నోట్ పుస్తకాల పంపిణీ

**మునగాల, విశాల భారతి:** మండల పరిధిలోని బరాఖత్ గూడెం, నారాయణ గూడెం ప్రభుత్వ పాఠశాలలో వాసవి క్లబ్ గ్రేటర్ వారి అధ్వర్యంలో నోట్ పుస్తకాల పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా గవర్నర్ వంగవేటి వెంకట గురుమూర్తి మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి మీ పాఠశాలకు, మీ తల్లి తండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకొని రావాలని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో ఆర్డినేటర్ ప్రతాపని సతీష్, క్లబ్ మండల అధ్యక్షులు కాపర్తి మణికంఠ కుమార్, తోట రమాదేవి, అర్వపల్లి పద్మ, కార్యదర్శి, చక్క కిషోర్, దేవరశెట్టి శ్వేత, అర్వపల్లి రామారావు, పొలిశెట్టి కాంతారావు, పొలిశెట్టి శ్రీనివాస్ రావు, పొలిశెట్టి రమేష్ చల్లా వెంకన్న, మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## పార్లమెంట్ లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలి

**మాదిగ హక్కుల పరిరక్షణ సమితి ములుగు జిల్లా అధ్యక్షుడు రామ్ కుమార్**

**నూగూరు /వెంకటాపురం, విశాల భారతి:** వర్షాకాలం పార్లమెంటు సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని మాదిగ హక్కుల పరిరక్షణ సమితి ములుగు జిల్లా అధ్యక్షుడు వేల్పుల రామ్ కుమార్ డిమాండ్ చేశారు.శనివారం మండల కేంద్రంలో ఆది మాదిగ హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు.బిజెపి అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఎస్సీ వర్గీకరణ చేస్తామని చెప్పి మాదిగలను మోసం చేసిందన్నారు.గత తొమ్మిది సంవత్సరాలుగా అధికారంలో ఉన్న భాజపా ప్రభుత్వం మాదిగల చిరకాల వాంఛ షెడ్యూల్డ్ కులాల వర్గీకరణను విస్మరించిందని వాపోయారు.ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ జరగకపోవడంతో ఎస్సీ లోనే 58 ఉపకులాలు అన్ని రంగాల్లో విద్యా ఉద్యోగ ఆర్థిక రాజకీయ రంగాల్లో సమాన అవకాశాలు హక్కులు పొందకుండా అన్యాయానికి గురవుతున్నారని వాపోయారు.ఎస్సీ వర్గీకరణ బిల్లును జాప్యం చేయకుండా ఈ పార్లమెంట్ సమావేశాల్లో ప్రవేశపెట్టాలని లేకుంటే రానున్న ఎన్నికల్లో బిజెపికి మాదిగలు ఓట్లతో బుద్ధి చెబుతామన్నారు. నాయకులు వేల్పుల హరీష్,చెన్నం సత్యం,వేల్పుల కిషోర్ తదితరులు ఉన్నారు.



## 'సక్సెస్‌ఫుల్‌గా ముగిసిన ఆంగ్ల ఉన్నతి శిక్షణ'

**మహబూబాబాద్/ తొర్రూరు, విశాల భారతి:** ఈరోజు ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తొర్రూర్ లో మూడు రోజుల ఆంగ్ల ఉన్నతి శిక్షణా కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా విద్యాశాఖ అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ ఆజాద్ చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ముగింపు కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఉన్నతి కార్యక్రమం ఒక నిరంతర కార్యక్రమమని, ప్రభుత్వ పాఠశాలలో పనిచేయుచున్న విద్యార్థిని విద్యార్థులు ఆంగ్లంలో ధారాళంగా మాట్లాడే విధంగా తయారు చేయబడిందని, దీనిని ఉపాధ్యాయులంతా కూడా సద్వినియోగం చేయాలని కోరారు. సిలబస్ పూర్తి చేయడం కన్నా విద్యార్థులకు వారి తరగతుల స్థాయిలలో నేర్చుకోవాల్సిన లర్నింగ్ అవుట్ కమ్స్ నేర్చుకునే విధంగా చేయాలని చెప్పారు. అసిస్టెంట్ కోర్స్ డైరెక్టర్ రవి, రిసోర్స్ పర్సన్స్ సత్యనారాయణ, సతీష్ రెడ్డి, ఆంతోని డిసౌజా, సంగీత, మహబూబాబాద్ జిల్లా ఎల్టా జనరల్ సెక్రెటరీ బయగాని రామ్మోహన్, మహబాద్ జిల్లా కార్యదర్శి భూమా వెంకటేశ్వర్లు, వివిధ మండలాల కన్వీనర్లు కో కన్వీనర్లు సురేష్ కుమార్, జావిదుల్లా బేగ్, శివకుమార్, సురేంద్ర గుప్తా, అంజయ్య మరియు తొర్రూర్ డివిజన్లో పనిచేయుచున్న ఆంగ్ల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎల్టా మహబూబాబాద్ జిల్లా జనరల్ సెక్రెటరీ బయగాని రామ్మోహన్ ఆంగ్ల విభాగం నుండి మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖలో ఏ ఎం ఓ గా పదవిని అలంకరించిన చంద్రశేఖర్ ఆజాద్ ను, జిల్లాస్థాయిలో స్పెల్ విజర్డ్ మరియు స్టోరీ టెల్లింగ్ పోటీల నిర్వహణ కోసం పదివేల రూపాయల సహకారం అందజేసిన సురేంద్ర గుప్తా ను, రిసోర్స్ పర్సన్స్ సత్యనారాయణ, సతీష్ రెడ్డి, అంతోని డిసౌజా, సంగీత లను మహబూబాబాద్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డు పొందిన జనిత, జావేదుల్లా బేగ్, అంజయ్య అంతోని డిసౌజా, సంగీత లను ఘనంగా శాలువాతో సత్కరించారు.



## బాలుడి దహన సంస్కారాలకు ఆర్థిక సాయం

**వాజేడు, విశాల భారతి:** మండలంలోని వాజేడు నాగారం గ్రామానికి చెందిన సూత్రపు సుధ చిన్న కుమారుడు సూత్రపు హరీశ్ (13) అనారోగ్యంతో చనిపోయాడు. దహన సంస్కారాల కోసం వాజేడు మండల బ బీఆర్ఎస్ పార్టీ నాయకులు రూ. 5,000 ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ వాజేడు మండల అధ్యక్షుడు, పెనుమల్లు రామకృష్ణారెడ్డి వాజేడు మండల అధికార ప్రతినిధి చెన్నం ఎల్లయ్య యూత్ మండల అధ్యక్షుడు మోడిగ తిరుపతి తల్లడి వెంకటేశ్వర్లు నాగారం గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ కల్లూరి సతీష్ వార్డ్ మెంబర్ పెనుమల్లు వెంకటరెడ్డి బీఆర్ఎస్‌పార్టీ నాయకులు చిరుమర్తి శ్రీనివాస్ బోనగిరి సాయికుమార్ తంగేళ్లపల్లి రామకృష్ణ కల్లూరి శ్రీనివాస్ కొరసా రవి తదితరులు పాల్గొన్నారు.

# 2013లో చనిపోయిన వ్యక్తికి..
# 2015లో అప్పు ఇచ్చారు..!!


- చనిపోయిన వ్యక్తికి లోన్‌శాంక్షన్ చేసిన ఎస్బీఐ
- ప్రజాప్రతినిధితో కలిసి బ్యాంకు సిబ్బంది నిర్వాకం
- లబోదిబోమంటున్న చనిపోయిన వ్యక్తి కుటుంబ సభ్యులు

**శాలిగౌరారం, విశాల భారతి :**

2013 లో చనిపోయిన వ్యక్తికి.. 2015లో బ్యాంకు సిబ్బంది లోన్‌శాంక్షన్‌చేశారు. ఈ నిర్వాకం నల్లగొండ జిల్లా శాలిగౌరారం మండల కేంద్రంలోని ఎస్బీఐ బ్యాంకులో వెలుగులోకి వచ్చింది. స్థానికుల వివరాల ప్రకారం.. నల్గొండ జిల్లా శాలిగౌరారం మండలం ఊట్కూరు గ్రామానికి చెందిన శివరాత్రి ఇద్దయ్య 2013 అక్టోబర్ 5న చనిపోయాడు. అయితే ఆయన పేరుపై ఉన్న భూమిపై అదే గ్రామానికి చెందిన ఓ ప్రజాప్రతినిధి బ్యాంకు సిబ్బందిని మచ్చిక చేసుకుని, లోన్ కోసం అప్లై చేశాడు. బ్యాంకు సిబ్బంది కనీసం ఆ రైతు ఎవరని కూడా పరిశీలించకుండా 2015 మార్చి 11న బ్యాంక్ అకౌంటు ఓపెన్ చేసి మరీ లోన్ శాంక్షన్ చేశారు. ఇటీవల లోన్ డబ్బులు చెల్లించాలని బ్యాంకు సిబ్బంది నుంచి పిలుపు రావడంతో ఇద్దయ్య బంధువులు అవాక్కయ్యారు. ఇక్కడి ఎస్బీఐ బ్యాంకులో చనిపోయిన వ్యక్తికి లోనిచ్చిన ఘనత బ్యాంక్ అధికారులది. కాగా ఇప్పించిన వ్యక్తి.. ఆ కుటుంబ సభ్యులను మోసం చేసి ఆ డబ్బును తానే జేబులో వేసుకున్నట్లుగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధికార పార్టీకి చెందిన ఆ ప్రజా ప్రతినిధి 2013లో చనిపోయిన వ్యక్తికి 2015లో బ్యాంక్ వాళ్లు లోన్ ఎలా ఇచ్చారో విచారించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. ఈ ఘటనపై ప్రజా ప్రతినిధి, బ్యాంక్ అధికారులపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. సదరు ప్రజా ఇలాంటి వందలాది మందిని మోసం చేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. బ్యాంక్ అధికారుల సహకారంతో వందల మందిని ఒకే వ్యక్తి మోసం చేయడం బ్యాంకు అధికారులతో అధికార అండదండలతో ఆ గ్రామ ప్రజాప్రతినిధి చేసిన సంఘటనపై తీవ్ర స్థాయిలో ప్రజలు తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కోరుతున్నారు.







## 'విద్యార్థులకు మాక్ పోలింగ్ పై అవగాహన సదస్సు'

**మఠంపల్లి, విశాల భారతి :** స్థానిక మట్టంపల్లి మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మఠంపల్లిలో విద్యార్థులకు మాక్ పోలింగ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి పానుగోతు చత్రు మాట్లాడుతూ భవిష్యత్తులో బాధ్యత గల పౌరులుగా ఓటుకు వేసేందుకు విద్యార్థులకు ఎన్నికలపై అవగాహన కల్పించడం అభినందనీయమన్నారు. ఎన్నికల ప్రాముఖ్యత, ఎన్నికల విధానం, బ్యాలెట్ పత్రాలతో ఓటు వేసే విధానం తదితర విషయాలలో అవగాహనకు సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయుడు పిల్లుట్ల వీరస్వామి ఆధ్వర్యంలో విద్యార్థులచే గ్రామంలో ర్యాలీ చేయించి,నమూనా ఎన్నికలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రామకృష్ణ, .నరసింహారావు, .అమలారాణి, నాగమణి, విజయలక్ష్మి, .సీతారాంరెడ్డి, శంకర్, బ్రహ్మం, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

**చిట్యాల, విశాలభారతి:** చిట్యాల పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉత్తమ ఉపాధ్యాయులని ఘనంగా సన్మానించారు. తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన ఉత్తమ ఉపాధ్యా ఉపాధ్యాయుల అవార్డుల ఎంపికలో చిట్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కి చెందిన ఉపాధ్యాయులు రేవతి (హిందీ), శ్రీవిద్య (తెలుగు) లు ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డులు అందుకున్న సందర్భంగా ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్ఎంసి చైర్మన్ పోలేపల్లి సత్యనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయినీలను శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది. మన పాఠశాల తరుపున అవార్డులు వచ్చినందుకు వారికి శుభాకాంక్షలు తెలిపారు. వై. రాధిక, ఎ.పద్మజ, పి. కవిత, సైదులు వనజ, మంజుల, జూనియర్ అసిస్టెంట్ సత్తయ్య, ఒఎస్ ఖలీల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## కాలుష్య నివారణతోనే ఓజోన్ పొరను కాపాడుకోగలం

**జీడిమెట్ల రవీందర్**

**చౌటుప్పల్ టౌన్, విశాల భారతి:** కాలుష్య నియంత్రణతోనే ఓజోన్ పొరను కాపాడుకోగలం అని ఇండియన్ ఎన్విరాన్మెంట్ సోషల్ ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు జీడిమెట్ల రవీందర్ అన్నారు. శనివారం ఇండియన్ ఎన్విరాన్మెంట్ సోషల్ ఫోరం ఆధ్వర్యంలో త్రినేటి హైస్కూల్లో నిర్వహించిన అంతర్జాతీయ ఓజోన్ దినోత్సవం సందర్భంగా అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో వక్తలు శ్యామల నాగ సేనరెడ్డి మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలోనే కాలుష్య నివారణ చర్యలు జరిగినప్పుడు ఓజోన్ పొరనుతో పాటు పర్యావరణ సమతుల్యతను కాపాడుకోగలుగుతామని అన్నారు. పరిశ్రమల నుండి వెలువడే వ్యర్థ కాలుష్యాలను నివారణ చర్యలు చేపట్టి పర్యావరణ అనుకూలతకు పాటుపడి కాలుష్య నివారణకు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమం సభ అధ్యక్షులు జీడిమెట్ల రవీందర్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో కాలుష్య ఉద్గారాలు పెరిగిపోతే మానవ మనుగడకు పెను ప్రమాదంగా కాలుష్యం మారనుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ట్రినిటీ స్కూల్ యజమాన్యం కె.వి.బి కృష్ణారావు,ప్రిన్సిపల్ డాక్టర్ ఉజ్జిని మంజుల,మైలుగోని సత్యనారాయణ,మన్నె శివరాణి,చంద్రిక,ఊదరి శ్యామ్,ఆరుట్ల లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.




## పార్లమెంట్‌సమావేశాల్లో మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టాలి

**భద్రాచలం బీఆర్ఎస్ఎమ్మెల్యే అభ్యర్థి తెల్లం వెంకట్రావు**

**భద్రాచలం, విశాల భారతి:** మహిళా బిల్లును ఈ పార్లమెంటు సమావేశంలో ఆమోదించాలని భద్రాచలం ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకట్రావు డిమాండ్‌చేశారు. సీఎం కేసీఆర్‌పిలుపు మేరకు జిల్లా అధ్యక్షుడు రేగ కాంతరావు ఆదేశాల ప్రకారం.. బీఆర్ఎస్‌మండల అధ్యక్షుడు ఆరికెల్ల తిరుపతిరావు ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుపతి రావు మాట్లాడుతూ ఎన్నో ఏండ్లుగా అనుమతికి నోచుకోని మహిళా బిల్లును ఈ పార్లమెంట్ సమావేశంలోనే ప్రవేశపెట్టి తీర్మానం చేసి బిల్లు పాస్ చేయించాలని బీజేపీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు రత్నం రమాకాంత్, చింతాటి చిట్టిబాబు, ఎండి నవాబ్, నర్ర రాము జాయింట్ సెక్రెటరీ బంబోతుల రాజీవ్, రత్నం రజినీకాంత్, మహిళా సెక్రటరీ ములకలపల్లి మదారి మాజీ సర్పంచ్ భూక్యా శ్వేత మైనార్టీ ప్రధాన కార్యదర్శి ఎం డి మైధిలి బేబీ, యూత్ డివిజన్ నాయకులు మల్లెల లోకేష్ యూత్ మండల అధ్యక్షులు గాడి విజయ్ సెక్రటరీ ఆకుల వెంకట్ ,కోశాధికారి మాచినేని భాను, కనకదుర్గ అమ్మవారి చైర్మన్ చింతడి రామకృష్ణ ఎస్సీ సెల్ అధ్యక్షులు కొప్పుల శ్రీనివాస్, సెక్రటరీ కాపుల శ్రీనివాస్, సీనియర్ నాయకులు పెద్దినేని శ్రీనివాస్, నక్క ప్రసాదు, చాట్ల రవికుమార్, కోటయ్య, ఎస్కే మస్తాన్, ఉద్యమ నాయకుడు కొండి ముక్కుల సాయిబాబు, దాలమ్మ మరియమ్మ లక్ష్మి ఒకటో వార్డు అధ్యక్షులు మామిళ్ళ రాంబాబు, 11వ వార్డు అధ్యక్షులు ఒగ్గు రమణా, పెద్ద ఎత్తున మహిళా కార్యకర్తలు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి మహిళా బిల్లులు పార్లమెంట్లో ఆమోదించాలని మెమోరాండం ఇచ్చారు.



## చంద్రబాబు ను వెంటనే విడుదల చేయాలి

**చౌటుప్పల్ టౌన్, విశాల భారతి:** టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా టీడీపీ మండల అధ్యక్షుడు ఎండీ అన్న భాయ్ అధ్యక్షతన టీడీపీ ఆఫీస్‌నుంచి బస్టాండ్ వరకు శనివారం నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం సీఎం జగన్మోహన్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసి స్వర్గీయ ఎలిమినేటి మాధవరెడ్డి విగ్రహం ఎదుట నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు ఎండీ అన్నాబాయ్ మాట్లాడుతూ ఎటువంటి ఆధారాలు లేకుండా నారా చంద్రబాబు నాయుడు గారిని అరెస్టు చేసి రిమాండ్ కు సరియైన విధానం కాదని తక్షణమే చంద్రబాబు నాయుడు గారిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బడుగు లక్ష్మయ్య, భువనగిరి పార్లమెంట్ కార్యదర్శి సిలువేరు నర్సింహ, సీనియర్ నాయకులు నల్ల పర్వతాలు యాదవ్ చౌటుప్పల్ పట్టణ అధ్యక్షులు భీమిరెడ్డి మల్లారెడ్డి, యాస్ డి వాహిబుద్దీన్, సుంకరి జంగయ్య కంచర్ల మారయ్య కోటేశ్వర్ శ్రీను జంగారెడ్డి ప్రభాకర్ కిష్టయ్య రామదాసు వీరయ్య వెంకటయ్య లింగస్వామి రంగయ్య అశోక్ పాండు పాల్గొన్నారు.



## సీనియర్ సిటిజన్స్ అసోసియన్స్ కొత్త కమిటీ ఎన్నిక

**చౌటుప్పల్ టౌన్ , విశాలభారతి:** సీనియర్ సిటిజన్స్ ఆ సంఘం జిల్లా అధ్యక్షులు శెట్టి బాలయ్య యాదవ్ గారి అధ్యక్షతన ప్రధాన కార్యదర్శి గారు పరిశీలకులు గా సభ్యులు కే నర్సింగ్ రావు కే సత్యనారాయణ గార్ల పర్యవేక్షణలో జిల్లా అనుబంధ సంఘ సంఘం మండలమైన చౌటుప్పల్ నందు వీవిధ గ్రామాల నుంచి వచ్చిన వయోదికలందరు సమావేశమై నూతన కార్యవర్గాన్ని ఏకాగ్రీవంగ ఎన్నుకున్నారు. ఆ సంఘం నూతన అధ్యక్షులుగా శ్రీకానుగుల వెంకటయ్య, ఉపాధ్యక్షులుగా బొమ్మిడి సత్తిరెడ్డి, ప్రధాన కార్యదర్శి గోశిక లక్ష్మయ్య, సంయుక్త కార్యదర్శి తూర్పునూరి కృష్ణ, కోశాధికారి తడిక నరసింహ, గౌరవ సలహాదారు బొమ్మిడి మోహన్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు కోణం వినోద,అంజయ్య, లక్ష్మీనారాయణ, వసంత, వాహిద్ ఉన్నారు.

## బీఆర్ఎస్‌లో వైటీపీ క్యాడర్ చేరడం లేదు



**దేవరుప్పుల, విశాల భారతి:** వైటీపీ నాయకులు,కార్య కర్తలు బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది శ్రీహరి హెద్దేవ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శనివారం బీ ఆర్ఎస్ లో చేరిన వారు వైఎస్ఆర్టీపీ నాయకులు, కార్యకర్తలు ఎవరూ లేరని, ఇతర పార్టీల వారిని బీఆర్ఎస్ లో చేర్చుకొని వాళ్లు వైటీపీ నాయకులని తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని. కేవలం వాళ్ల రాజకీయ లబ్ధి కోసమే ఇలాంటి తప్పుడు ప్రచారా లు చేస్తున్నారని.మండిపడ్డారు. పెద్దమదూర్ గ్రా మానికి చెందిన వీరేష్ అనే వ్యక్తికి వైఎస్ఆర్ టీపీ కి ఎలాంటి సంబంధం లేదని.. బిఆర్ఎస్ తప్పుడు ప్రచారాలు చేస్తున్నందుకు వైటీపీ తీవ్రంగా ఖండి స్తుందని.. వైతెపా నేతలు బిఆర్ఎస్ లో చేరేవాళ్ళు ఎక్కడకూడా లేరని.. ఇలాంటి తప్పుడు ప్రచారం చేయడం బిఆర్ఎస్ నేతలకు మంచి పద్ధతి కాదని.. త్వరలో మా భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని అన్నారు.

# తండా బిడ్డల గోసను తీర్చిన కేసీఆర్

- ప్రత్యేక పంచాయతీలుగా మార్చిన ఘనత సీఎం దే
- కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాలు నమ్మొద్దు
- రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి దయాకర్ రావు



**మహబూబాబాద్/తొర్రూర్, విశాల భారతి :** తండా బిడ్డల గోసను తీర్చిన మహానుభావుడు సీఎం కేసీఆర్ అని, బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మరో మారు ఆశీర్వదించాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. మండలంలోని గుడిబండ తండా, పెద్ద మంగ్యా తండా, టీక్యా తండా, బొజ్జ తండా కొమ్మనపల్లి తండా, సోమవరపుకుంట తండాల్లో తండా బాట కార్యక్రమం నిర్వహించారు.ముఖ్యఅతిథిగా మంత్రి దయాకర్ రావు పాల్గొన్నారు.ఈ సంద ర్భంగా ఆయా తండాల్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేసారు. గ్రా మపంచాయతీ నూతన భవనాలకు శంకుస్థాపన, సిసి రోడ్లకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు, కొన్ని బీటీ రోడ్లకు శంకుస్థాపనలు ప్రారంభోత్స వాలు చేస్తూ మంత్రి ఆయా తండాల్లో పర్యటించా రు.తండావాసులు, మహిళలు సంప్రదాయ పద్ధతుల్లో డప్పు చప్పుళ్ళు, నృత్యాలతో బతుకమ్మలతో ఎదురేగి, కుంకుమ తిలకం దిద్ది, ఎడ్ల బండి పై ఊరేగిస్తూ మంత్రికి ఘనంగా స్వాగతం పలికారు. ఆయా తండాల్లో వేర్వేరుగా జరిగిన సభలలో మంత్రి మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రిని ఆయా తండాల ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. బతుకమ్మలు, కోలాట నృత్యాలు, డప్పు వాయిద్యాలు, పూలు చల్లుతూ, తిలకం దిద్దుతూ ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్, ఈజీఎస్ రాష్ట్ర డైరెక్టర్ లింగాల వెంకటనారాయణ గౌడ్, బీ ఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసుమర్తి సీతారా ములు, సర్పంచులు లకావత్ శోభన యాకూబ్, మాలోతు కాలు నాయక్, జాటోతు శారదా రమేష్, జాటోతు కౌసల్య బోజు, పాడియా రమేష్‌నాయక్, బానోతు యాకమ్మ కిషన్ నాయక్, నాయకులు కర్నే నాగరాజు, కుర్ర శ్రీనివాస్, నలమాస ప్రమోద్, జాటోతు స్వామి నాయక్, కోటి రామ్ నాయక్, జగన్, సోమ్లానాయక్, వెంకన్న, బాసు తదితరులు పాల్గొన్నారు.


## ప్రిన్సిపాల్ వేధింపులు తాళలేక అటెండర్ ఆత్మహత్యాయత్నం



**మహబూబాబాద్/ఇనుగుర్తి, విశాల భారతి:** ఇనుగుర్తి సాంఘిక సంక్షేమ శాఖ బాలికల హాస్టల్ లో ప్రిన్సిపాల్ వేధింపులు తాళలేక అటెండర్ స్వరూప విష గుళికలు మింగి ఆత్మహత్య చేసుకు నేందుకు ప్రయత్నించింది. ఈ ఘటన శుక్రవారం చోటు చేసుకోగా విషయాన్ని బయటకు రానీయ కుండా ప్రిన్సిపాల్ జాగ్రత్త పడినట్లు తెలుస్తోంది. ఓవర్ డ్యూటీలు వేయడం, వ్యక్తిగత పనులు చేయించుకోవడం, అనారోగ్యంతో ఉన్నా సెలవు కావాలంటే ఇవ్వకుండా ఒత్తిడికి గురి చేయడం లాంటి వేధింపులతో సదరు అటెండర్ ఆత్మహత్య చేసుకునేందుకు విష గుళికలు మింగింది. ఈ విషయాన్ని బయటకు తెలియకుండా ప్రిన్సిపాల్ సిబ్బందిని బెదిరించినట్లు తెలిసింది. బాధితురాలు కుటుంబ సభ్యులకు విషయం తెలి యడంతో ఆమెను తొర్రూరులోని ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు. ఈ విషయంపై కేసముద్రం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసేందుకు బాధ్యత కుటుంబ సభ్యులు సిద్ధమవుతున్నారు.

## బిర్యానీ సెంటర్ ను ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్ రజిత

**నిర్వాకుడు మార్క రాజు గౌడ్ కు అభినందనలు...**



**చిగురుమామిడి,విశాలభారతి:** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం కొండాపూర్ గ్రామా నికి చెందిన మార్క రాజు గౌడ్ అనే యువకుడు సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో ఏర్పాటు చేసిన బిర్యానీ సెంటర్ ను శనివారం హుస్నాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ ఆకుల రజిత వెంకన్నలు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ హుస్నాబాద్ పట్టణం దినదినము మరింత అభివృద్ధి చెందుతుందని,పట్టణ ప్రజలతోపాటు పరిసర ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా వారికి అవసరాలకు అనుగుణంగా నూతన సెంటర్లు ఏర్పాటు చేయడం సంతోషించ దగ్గ విషయం అన్నారు. వినియోదారులకు నాణ్య మైన ఫుడ్ ను అందజేసి దినదిన అభివృద్ధి సాధిం చాలని సూచించారు.బిర్యానీ సెంటర్ నిర్వాకుడు మార్క రాజు గౌడ్ ను చైర్ పర్సన్ రజిత వెంకన్న, కౌన్సిలర్లు అభినందించారు. రాజుగారి బిర్యాని సెంటర్ ను విద్యుత్ బల్బులు,బెలూన్స్ తోపాటు వివిధ రకాల చిత్రపటాలతో వినియోగదారులను ఆకర్షించే విధంగా అందంగా అలంకరించారు.వి నియోగదారులకు వివిధ రకాల ఆఫర్స్ ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కోమటి స్వర్ణ లత సత్యనారాయణ,నాయకులు అక్కు శ్రీనివా స్,వాల నవీన్,బొల్లి శ్రీనివాస్,జున్నోజు శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.




## విద్యార్థులు లక్ష్యసాధనకు కృషి చేయాలి

**మున్సిపల్ కమిషనర్ సరస్వతి**

**మహబూబాబాద్ / తొర్రూరు, విశాల భారతి:** విద్యార్థులు లక్ష్యసాధనకు చిత్తశుద్ధితో కృషి చేయాలని మున్సిపల్ కమిషనర్ పుష్పాల సరస్వతి అన్నారు. శనివారం డివిజన్ కేంద్రంలోని చాంబర్ ఆఫ్ కామర్స్ భవనంలో వెంకటేశ్వర ఒకేషనల్ జూనియర్ కళాశాల ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ జాటోతు రమేష్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో సరస్వతి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించా రు. కమిషనర్ మాట్లాడుతూ...ప్రస్తుత కాలమాన పరిస్థితుల్లో విద్యార్థులు సృజనాత్మకత, నైపుణ్యం పెంపొందించుకోవాలిసిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. చిన్నతనంలోనే లక్ష్యాన్ని నిర్దేశిం చుకుని కమ్యూనికేషన్ స్కిల్స్ పెంపొందించు కుంటూ, సమ యపాలనతో ఇష్టంతో కష్టపడి చదవాలన్నారు. లక్ష్య సాధన పోరాటంలో విద్యార్థులు ఓటమిని సైతం గుణపాఠంగా నేర్చుకుని ఇష్టంతో కష్టపడి చదవాలని సూచించారు. నేటి ఆధునిక కాలంలో చదువుల భారంతో విద్యార్థులు మానసిక సం ఘర్షణ పడుతున్నారన్నారు. వాటి నుంచి విద్యా ర్థులు బయటకి వచ్చేలా టీచర్లు ప్రత్యేకంగా పర్సనాలిటీ, కెరియర్ గైడెన్స్‌పై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్య ప్రదర్శనలు ఆద్యంతం ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ బి. అశోక్, డైరె క్టర్లు ఎం. సాగర్, బి. శ్రీను, ట్రైబల్ జర్నలిస్టు అసో సియేషన్ రాష్ట్ర నాయకులు లాకావత్ యాదగిరి నాయక్, మున్సిపల్ మేనేజర్ కట్ట స్వామి, జర్నలిస్టు జిలుకర రాజు, అధ్యాపకులు ఏ. శ్రీని వాస్, బి. వెంకన్న, జి. కృష్ణ, బి. దివ్య తదితరులు పాల్గొన్నారు.



## గణేశ్ విగ్రహాలను పంపిణీ చేసిన లేగ రామ్మోహన్ రెడ్డి

**దేవరుప్పుల విశాల భారతి:** మండలకేంద్రంలోని ఎంఎన్ఆర్ గార్డెన్ లో వినాయక చవితి సందర్భం గా పాలకుర్తి నియోజకవర్గంలోని దేవరుప్పుల, పాలకుర్తి, కొడకండ్ల మండలాల ఆయా గణేష్ యూత్ అసోసియేషన్లకు గణేష్ విగ్రహాలను పంపిణీ చేసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగ రామ్మోహన్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ పాలకుర్తి నియోజక వర్గ ప్రజలకు నా వ్యక్తి గతంగా,నా స్వంత ఖర్చులతో గణేష్ విగ్రహాలను పంపిణీ చేస్తున్నానని.. పార్టీలకు అతీతంగా ఈ విగ్రహాలను గణేష్ యూత్ యువకులకు అంద జేస్తున్నామని.. ఈ నవరాత్రులను పురస్కరించు కొని స్వామి వారిని అత్యంత భక్తిశ్రద్ధలతో నిత్యం పూజలు చేసి స్వామి వారి అనుగ్రహం పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేవరుప్పుల మండల అధ్యక్షుడు భాగాల నవీన్ రెడ్డి,తిరుపతి నాయక్, సాయి,గణేష్,రమేష్,రాజోజు నరసింహ చారి ,రామారావు,మహేష్,సందీప్,హరీష్,బాబురా వు,మహేష్,నరసయ్య,యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ లో చేరిన దేవరుప్పుల మండల బీజేపీ,వైటీపీ లీడర్లు

**కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి 'ఎర్రబెల్లి'**

**దేవరుప్పుల, విశాల భారతి:** మండలానికి చెందిన బీజేవైఎం నేత ఆకవరం రాజు, మల్లేష్, వై.ఎస్.ఆర్.టి నేత వీరేష్ అధ్వర్యంలో పలువురు నాయకులు, కార్యకర్తలు 'రాష్ట్ర పంచాయతీ రాజ్ ,గ్రామీణాభివృద్ధి,గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు' సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. మంత్రి వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ గారు చేసిన అభి వృద్ధి,బిఆర్ఎస్ పార్టీ చేసిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని.. పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని.. వచ్చే ఎన్నిక ల్లో బిఆర్ఎస్ పార్టీని గెలిపించడానికి శాయ శక్తుల కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్,బిఆ ర్ఎస్ నాయకులు బస్వ మల్లేశ,బబ్బురి శ్రీకాంత్ గౌడ్,మండల ప్రధాన కార్యదర్శి చింత రవి, యువజన నాయకుడు కోతి ప్రవీణ్,తదితరులు పాల్గొన్నారు.



## ప్రారంభానికి సిద్ధమవుతున్న బీఆర్ఎస్ ములుగు జిల్లా ఆఫీస్

**ములుగు, విశాల భారతి :** ములుగు జిల్లా కేంద్రంలోని బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయం త్వరలో ప్రారబోత్సవం కార్యక్రమం జరగను న్న నేపథ్యంలో పార్టీ కార్యాలయ ఆవరణలోని పనులను ములుగు జిల్లా అధ్యక్షులు కాకలమర్రి లక్ష్మణరావు పరిశీలించి పనులను త్వరగా పూర్తి చేయాలనీ సూచించారు. ఈ కార్యక్రమం లో రైతు బంధు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు పల్లా బుచ్చయ్య గోవిందరావుపేట జడ్పీటీసీ తుమ్మల హరిబాబు ములుగు ఎంపీపీ శ్రీమతి గంద్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్ వెంకటాపురం ఎంపీపీ బుర్ర రజిత సమ్మయ్య జడ్పీటీసీ గై రుద్రమదేవి అశోక్ రెడ్డి ఏటూరునాగారం ఎంపీపీ అంతటి విజయ నాగరాజు తడ్వాయి ఎంపీపీ గొంది వాణిశ్రీ జడ్పీటీసీ లు , అన్ని మండల పార్టీ అధ్యక్షు లు బాదం ప్రవీణ్ లింగాల రమణ రెడ్డి కుడుముల లక్ష్మీనారాయణ గడదాస్ సునీల్ వెంకటాపురం సీనియర్ నాయకులు గోడవర్తి నర్సింహా మూర్తి జిల్లా ముఖ్య నాయకులు ఎంపీటీసీ లు సర్పంచ్ లు అన్ని గ్రామల పార్టీ అధ్యక్షులు సొసైటీ ఛైర్మెన్స్ బి ఆర్ ఎస్ పార్టీ అనుబంధ సంఘాలు మాజీ ఎంపీపీ లు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## రాజకీయాలకు అతీతంగా 'ఎర్రబెల్లి' ట్రస్టు సేవలు

**మహబూబాబాద్ / తొర్రూరు, విశాల భారతి:** రాజకీయాలకు అతీతంగా తాను, తాము స్థాపిం చిన ఎర్రబెల్లి ట్రస్టు అధ్వర్యంలో సేవ చేస్తున్నట్లు, తన వద్ద డబ్బులు లేనప్పటికీ, పలువురు స్నేహి తుల సహకారంతో విశేషంగా సేవా కార్యక్రమా లు నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రా మీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పేర్కొన్నారు. పా లకుర్తి నియోజకవర్గం లో యువతకు ఉచితంగా ఎర్రబెల్లి ట్రస్ట్ ద్వారా డ్రైవింగ్ లైసెన్సుల జారీ కా ర్యక్రమం నిర్వహిస్తుండగా, ఈ రోజు మహబూ బాబాద్ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం తొర్రూర్ లోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో పలువురికి ఉచిత లెర్నింగ్ డ్రైవింగ్ లైసెన్సులను మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబె ల్లి దయాకర్ రావు మాట్లాడుతూ, ఉషా దయాకర్ రావు గారి నేతృత్వంలో నిర్వహిస్తున్న ఎర్రబెల్లి ట్రస్టు వైద్య ఆరోగ్య శిబిరాలతో పాటు కరోనా కష్టకాలంలో నిరుపేదలకు నిత్యావసర సరుకుల పంపిణీ, ఉచిత శిక్షణ ఉచితంగా కుట్టు మిషన్ల పంపిణీ, ఉపాధి హామీ కూలీలకు లంచ్ బాక్సుల పంపిణీ, నిరుద్యోగ యువతకు ఉచిత ఉపాధి, ఉద్యోగ శిక్షణ, తాజాగా యువతకు డ్రైవింగ్ లైసెన్సుల పంపిణీ వంటి పలు కార్యక్రమాలను దిగ్విజయంగా చేపట్టినట్లు తెలిపారు. ప్రజలకు సేవ చేయడంలో ఉన్న సంతృప్తి మరెందులోనూ లేదని మంత్రి అన్నారు. అందుకే తాను నిరంతరం ప్రజా సేవలో ఉంటూనే ప్రజలకు అందుబాటులో ఉంటూనే వారి ఆదరాభిమానాలతో ఎమ్మెల్యేగా గెలుస్తూ ఇవాళ మంత్రిగా ఉన్నానని ఇదంతా ప్రజల ఆశీర్వాదమేనని తెలిపారు. ప్రజల ఆశీర్వా దాలు తనకి ఎప్పుడు ఉంటాయన్న ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్ర తినిధులు, ఆయా గ్రామాలకు చెందిన డ్రైవింగ్ లై సెన్సులు పొందిన అభ్యర్థులు, సంబంధిత శాఖకు చెందిన అధికారులు, పలువురు ప్రజలు, పార్టీ ప్ర ముఖులు, కార్యకర్తలు, ప్రత్యేకించి యువకులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ విజయభేరి బహిరంగ సభను జయప్రదం చేయండి

**తొర్రూరు, విశాల భారతి :** కాంగ్రెస్ పార్టీ ఆధ్వ ర్యంలో నేడు హైదరాబాదులో నిర్వహించే విజ యభేరి బహిరంగ సభను జయప్రదం చేయాలని మాజీ టీపీసీసీ సభ్యుడు ముత్తినేని సోమేశ్వర రావు అన్నారు. శనివారం డివిజన్ కేంద్రంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో సోమే శ్వరరావు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర కలను సోనియా గాంధీ సాకారం చేసిందని, ఆమె రాష్ట్రం ఇవ్వడం వల్లే కెసిఆర్ తెలంగాణకు ముఖ్యమంత్రి అయ్యాడన్నారు. సోనియా గాంధీ ఇచ్చిన తెలంగా ణలో దోపిడీదారులు రాజ్యం వేలుతున్నారన్నారు. సోనియా గాంధీ ఆశయం మేరకు తెలంగాణను దొరలు దోపిడీదారుల నుంచి తప్పించి కాంగ్రెస్ కు పట్టం కట్టాలన్నారు. పాలకుర్తి నియోజకవర్గంతో సంబంధం లేని మంత్రి దయాకర్ రావు ఇక్కడి ప్రజలను మభ్యపెట్టి గెలుస్తున్నాడని దుయ్యబట్టా రు. సునాయాసంగా ఈ ఎన్నికల్లోను గెలుస్తానని ప్రగల్భాలు పలుకుతున్న పలుకుతున్న దయాకర్ రావు ఎందుకు కాంగ్రెస్, ప్రతిపక్షాల నాయకుల ను కొనుగోలు చేస్తున్నాడని ప్రశ్నించారు. తాము తలుచుకుంటే 30 మంది ముఖ్యమైన బీఆర్ఎస్ లీడర్లను కాంగ్రెస్ లో చేర్పించుకునే సత్తా ఉంద న్నారు. నియోజకవర్గానికి ఏం చేశావో శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. చెన్నూరు రిజర్వాయర్ ను పూర్తి చేయలేదని, ఎక్కడా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వలేదని.. ప్రతి హామీ మోస పూరితమన్నారు. తెలంగాణ కలను నెరవేర్చిన సో నియాగాంధీకి కృతజ్ఞతలు తెలిపేందుకు విజయ భేరి సభను పార్టీ పెద్ద ఎత్తున నిర్వహిస్తుందని, ఈ సభను జయప్రదం చేయాలని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయన్నారు. సభకు భారీగా తరలి వెళ్లి సోనియాగాంధీకి నీరాజనాలు పలికి పాలకుర్తి సత్తా చాటాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కోటగిరి సుదర్శన్, పత్తేపురం సర్పంచ్ గూడెల్లి సోమలక్ష్మి వెంకన్న, వెలికట్ట గ్రామ శాఖ అధ్యక్షులు దేవేందర్ రాజు,వార్డు సభ్యులు పబ్బాల రాము ఓబీసీ జిల్లా కార్యదర్శి నలమాస సమ్మయ్య గౌడ్, బీసీ సెల్ మండల అధ్యక్షులు దీకొండ శ్రీనివాస్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు బచ్చలి లక్ష్మణ్, ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షులు రాంపల్లి రవి, వెలికట్ట గ్రామ కిసాన్ సెల్ అధ్యక్షు లు ఎద్దు కొమురెల్లి, వర్కింగ్ ప్రెసిడెంట్ కొమ్ము సోమన్న, యూత్ అధ్యక్షులు వీరమనేని రమేష్, ఖానాపురం గ్రామ శాఖ అధ్యక్షులు ఎండీ పాషా, నాయకులు మాచర్ల సత్తయ్య, రామచంద్రు, సతీష్, జూకంటి వెంకన్న, రాజకుమార్, ఎస్. కె రాజబెల్లి, పవన్, అశోక్ మహేష్, సురేందర్, అఖిల్, పాండియా నాయక్, రంగయ్య, అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.



## తిరుమలాయపాలెంలో కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

**తిరుమలాయపాలెం, విశాల భారతి:** మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కాంగ్రెస్ పార్టీలో చేరడంతో తిరుమలాయపాలెం మండల కేంద్రంలో శనివారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జడ్పిటిసి బెల్లం శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆయన అభిమానులు అనుచరులు టపాసులు కాల్చి సంబరాలు చేసు కున్నారు అనంతరం జై సోనియా జై తుమ్మల జై రాహుల్ జై రేవంత్ రెడ్డి నినాదాలతో మార్మోగా యి ఈ సందర్భంగా బెల్లం శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో వచ్చే అసెంబ్లీ ఎన్నికల తో పాటు సార్వత్రిక ఎన్నికల్లో కేంద్రంలో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడుతుందని దీనికి ప్రతి కార్యకర్త శక్తివంతుల్లేకుండా సైనికుల పనిచేసి మోడీ ప్రభుత్వాన్ని కెసిఆర్ ప్రభుత్వాన్ని గద్దె దించాలని ఆయన కోరారు మండల కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్, న్యా యవాది రామసహాయం అరవింద్ రెడ్డి, మద్దినే ని మధుసూదన్, పిండిప్రోలు మాజీ ఎంపిటిసి చామకూరి సురేందర్, జల్లేపల్లి ఎంపీటీసీ బానోత్ బాలు నాయక్, జోగులపాడు సర్పంచ్ నల్లబెల్లి లింగయ్య, పోలే పొంగు సంజీవయ్య, మాజీ సర్పంచ్ భూక్య వీరన్న, విక్రం రెడ్డి, మోర విజయ పాల్ రెడ్డి, చీమ లక్ష్మయ్యపాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులతో ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలి



**తిరుమలాయపాలెం, విశాల భారతి:** సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో ప్రజలు జాగ్రత్త వహించి, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సుబ్లేడ్ పిహెచ్ సి ప్రధాన వై ద్యాధికారి వసుంధర, అన్నారు. ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం రఘునాధపా లెం గ్రామంలో అత్యధికంగా జ్వరాలు విస్తరిస్తు న్నాయన్న నేపథ్యంలో స్థానిక సర్పంచ్ నీరుడు దేవా, భాగ్యమ్మ, లక్ష్మి, నర్సయ్య, ఆధ్వర్యంలో సుబ్లేడ్ పిహెచ్ సి హాస్పిటల్ వారు హెల్త్ క్యాంప్ ను ఏర్పాటు చేశారు. స్థానిక ప్రజలకు చెకప్ లు చేసి మందులు పంపిణీ చేశారు. అనంతరం డాక్టర్ వసుంధర మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు డెంగ్యూ, మలేరియా విస్తరిస్తున్న నేపథ్యంలో చు ట్టుప్రక్కల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి వెంకటరమణ, ఫీల్డ్ అసిస్టెంట్ నీరుడు భాస్కర్ రావు, ఆశ వర్కర్స్ మమత, పుష్పలత, అంగన్వాడీ టీచర్ బుచ్చమ్మ, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## 'తపాలా శాఖలో ఉత్తమ సేవలందించాలి'

■ ఐపీఎం సైదిరెడ్డి

**శాలిగౌరారం, విశాల భారతి :** తపాలా శాఖలోని ఉద్యోగులంతా ఉత్తమ సేవలందించడంతో పాటు, తపాలా శాఖ సేవలను, బీమా సౌకర్యాలను ప్రజలకు వివరించాలని తపాలా శాఖ సూర్యాపేట సబ్ డివిజనల్ ఇన్‌స్పెక్టర్ ఎస్. సైదిరెడ్డి కోరారు. శనివారం శాలిగౌరారం మండలం వల్లాల సబ్ పోస్టల్ ఆఫీస్‌లో శాలిగౌరారం బీపీఎం శేషం జగన్ మోహనా చార్యులు పదవీ విరమణ వీడ్కోలు అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వల్లాల సబ్ పోస్టల్ పరిధిలోని తపాలా ఉద్యోగులు జగన్ మోహన చార్యులు ను ఘనంగా సన్మానించారు. ఆయన తపాలా శాఖలో 35 సంవత్సరాలు గా పని చేసి ఎన్నో సేవలు అందించారని అన్నారు. ఈ సందర్భంగా సైదిరెడ్డి మాట్లాడుతూ పోస్టల్ శాఖ లోని సిబ్బంది విధి నిర్వహణలో ప్రజలకు చక్కటి సేవలు అందించి మంచి గుర్తింపు పొందాలన్నారు. ఈ కార్యక్రమం లో హెచ్. పి. ఎం.యాదగిరి,ఎం.ఓ. వేణు,ఈ. డి. లింగయ్య,ఉప్పలయ్య,నాగరాజు, బీపీఎంలు వలిశెట్టి శరథ, లక్ష్మణ్, సూక్యానాయక్, వీరయ్య, సౌమ్య, సలీం, శ్రీనివాసా చారి, తాందారి నరేశ్ తదితరులు పాల్గొన్నారు.



## దళితులంతా ఎమ్మెల్యే రెడ్యానాయక్ వెన్నంటే..

■ బీఆర్ఎస్‌మండలాధ్యక్షుడు తోట లాలయ్య

**మహబూబాబాద్/ కురవి, విశాల భారతి :** రాజోలు ఎస్సీ కాలనీ వాసులు, యాదవ కులస్తులు బీఆర్ఎస్‌పార్టీ మండల అధ్యక్షుడు తోట లాలయ్య ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రెడ్యానాయక్ ను వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. రాబోయే రోజుల్లో ఈ నియోజకవర్గ సబ్బండ వర్గాల సంక్షేమ విధాత ఎమ్మెల్యే రెడ్యానాయక్ వెన్నంటి ఉండి భారీ మెజారిటీతో గెలిపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ షేక్ మస్తాన్, సీనియర్ నాయకులు అంబటి విష్ణు వర్ధన్, రాజగొల్ల సత్యనారాయణ, పాశం వెంకన్న, బస్వ వెంకన్న, గుంటుక యాదగిరి, యాదవ సంఘం నాయకులు పోతుల రాంమూర్తి, పోతుల దిలీప్, పెద్ద గొల్ల మేకల క్రిష్ణ, చెవుల వెంకన్న, పడాల మల్లయ్య, ఎద్దు బాలయ్య, మేకలరామన్న, కుర్రి ఐలయ్య, దళిత నాయకులు నల్ల ఉపేందర్, బొడ్డు ఉపేందర్, బొడ్డుకృష్ణ మూర్తి, బూర్గుల వెంకటేష్, బొడ్డు చిరంజీవి, నల్ల విజయ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ విజయభేరి ని సక్సెస్ చేద్దాం

**మాదారం ఎంపీటీసీ జనార్ధన్ యాదవ్**



**శాలిగౌరారం, విశాలభారతి :** రంగారెడ్డి జిల్లా తుక్కుగూడలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే విజయభేరి బహిరంగ సభను విజయవంతం చేసేందుకు శాలిగౌరారం మండల వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తరలిరావాలని కాంగ్రెస్ పార్టీ మాదారం ఎంపీటీసీ నోముల జనార్ధన్ యాదవ్ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా నోముల జనార్ధన్ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ విజయభేరి బహిరంగ సభతో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం రావడంతో పాటు రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని అన్నారు.విజయభేరి బహిరంగ సభలో సోనియా గాంధీ ప్రసంగంతో పాటు రాహుల్ గాంధీ ప్రియాంక గాంధీ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే చేయవలసిన సంక్షేమ పథకాల గురించి భరోసా కల్పించేందుకు హామీ ఇవ్వనున్నట్లు తెలిపారు. మండల వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున విజయభేరి బహిరంగ సభకు తరలిరావాలన్నారు.



## కాంగ్రెస్ నేతల సన్మానం

**ఆమనగల్లు, విశాల భారతి:**నూతనంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా నియమితులైన తెలగమల్ల జగన్ ను గురువారం పిసిసి సభ్యులు ఆయిల్ల శ్రీనివాస్ గౌడ్ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ నేతలు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించి, అభినందించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతి కోసం గ్రామీణ స్థాయిలో శ్రమిస్తున్న ఇలాంటి కార్యకర్తలకు ఎప్పుడు పార్టీ అండగా నిలిచి గుర్తిస్తుందని అయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్లు మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ అధ్యక్షుడు యట నర్సిహమ్మ, పట్టణ అధ్యక్షుడు మనయ్య, ఖాదర్, పర్వతాలు, జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కృష్ణా నాయక్, వసపుల శ్రీశైలం, అలిమ్, సురేష్ నాయక్, బాబా, సురేష్, శ్రీను శెట్టిపల్లి, ప్రసాద్, రామకృష్ణ, తరిదాతలు పాల్గొన్నారు.

## క్యాష్ రివార్డులు అందుకున్నలేడికానిస్టేబుల్స్



**ఆమనగల్లు, విశాల భారతి:**పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పంప్ హౌస్ ప్రారంభోత్సవానికి వెళ్తున్న సీఎం కాన్వాయిని ఆమనగల్లు పట్టణంలో అడ్డుకోబోయిన బీజేవైఎం కార్యకర్తను నిలువరించి, కానిస్టేబుల్స్ రివార్డులు అందుకున్నారు. కాన్వాయ్ కి ఎలాంటి అడ్డంకులు లేకుండా సాఫీగా కాన్వాయ్ వెళ్ళే విధంగా విధులు నిర్వహించిన ఉమెన్ కానిస్టేబుల్స్ అపర్ణ, రమాదేవి లను శంషాబాద్ డిసిపి నారాయణ రెడ్డి క్యాష్ రివార్డుతో అభినందించారు.

# రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తితో ఉద్యమిద్దాం

■ సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి



**మహబూబాబాద్/ కురవి, విశాల భారతి:** తెలంగాణ రైతాంగ సాయుధ వీరోచిత పోరాట స్ఫూర్తితో నేటి తెలంగాణలో ప్రజాస్వామిక హక్కుల కోసం పోరాటాలు కొనసాగిద్దామని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. సీపీఐ మండల సమితి ఆధ్వర్యంలో కురవి మండల కేంద్రం లో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట 75 వ, వార్షికోత్సవాల సందర్భంగా అమరవీరుల రూపానికి పూలమాల వేసి అరుణ పతాకాన్ని ఎగురవేశారు. సీపీఐ మండల కార్యదర్శి కరణం రాజన్న అధ్యక్షతన జరిగిన సమావేశంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ.. భూస్వామ్య, పెత్తందారీ వర్గాల ఆగడాలను, నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా, భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం కమ్యూనిస్టుల నాయకత్వంలో కొనసాగిన రైతాంగ సాయుధ పోరాటంలో 4000 మందికి పైగా అమరులై, వేలాది గ్రామాలను విముక్తం చేసి, 10 లక్షల ఎకరాల భూమిని పంచి పేద బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచి తెలంగాణ ప్రాంతాన్ని భారత్ లో విలీనం గావించడానికి తోడ్పడ్డది ముమ్మాటికీ నాటి సాయుధ పోరాటమేనని, చరిత్రను వక్రీకరించడానికి మతోన్మాద శక్తులు మతం రంగు పులిమి హిందూ ముస్లింల పోరాటంగా చిత్రీకరించడం సిగ్గుమాలిన చర్య అని అన్నారు. చరిత్రకు మసిపూసి మారేడు కాయలు చేసే బిజెపి మతోన్మాద శక్తులను ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నెల్లూరు నాగేశ్వరరావు, పోగుల శ్రీనివాస్ గౌడ్, బుర్ర సమ్మయ్య, కన్నె వెంకన్న, దూదికట్ల సారయ్య, బుడమ వెంకన్న, బూర్గుల కృష్ణ, పోలేపాక వెంకన్న, కురాకుల వీరన్న, గట్టయ్య, ఏసు, నక్క ఉమా, అచ్చమ్మ, తురక ఎల్లమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 17న తెలంగాణ విద్రోహ దినంగా జరపండి

■ ఏఐకేఎంఎస్ నేత తిమ్మిడి హనుమంతరావు



**తిరుమలాయపాలెం, విశాల భారతి :** నిజాం ఆగడాలకు వ్యతిరేకంగా తెలంగాణ ప్రాంతంలో 20 వ శతాబ్దం ప్రారంభం నుంచే గొప్ప ఉద్యమాలు సాగాయని, 1948 సెప్టెంబర్ 17న యూనియన్ సైన్యాలు తెలంగాణలో ప్రవేశించే నాటికి , నిజాం తన శక్తిని ప్రజా మూలంగా కోల్పోయాడని అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) ఖమ్మం జిల్లా నాయకులు తిమ్మిడి హనుమంతరావు అన్నారు. కమ్యూనిస్టుల నాయకత్వాన ప్రజాకారులను మట్టి కల్పించారని నిజాం అనుకూల అన్ని మతాలలోని ముఖ్యంగా హిందూ మతానికి చెందిన జమీందారులైన విసునూరు రామచంద్రారెడ్డి, ఎర్రబాడు దొర ప్రతాప్‌రెడ్డిల, దొరల ఆక్రమణకు గురైన సుమారు పది లక్షల ఎకరాల భూమిని ప్రజలు పంచుకోవడం జరిగిందని అన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పై ప్రజా వ్యతిరేక వరం అవుతుందని దాన్ని ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలు సంఘటితంగా కాకుండా వారిని గ్రామాల్లో ఉంచడానికి సెప్టెంబర్ 17న , రాజకీయ ఎత్తుగడగా ఇది కూడా వాడుకుంటుందని సెప్టెంబర్ 17 విలీనం, విమోచన అంటూ పాలకవర్గాలు సీపీఐ , సీపీఎం చరిత్రను వక్రీకరిస్తున్నాయని ,తెలంగాణ ప్రజలు వీటికి మోసపోకూడదు సెప్టెంబరు 17ని ముమ్మాటికి విద్రోహ దినంగా జరపాలని అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకుడు తిమ్మిడి హనుమంతరావు, తెలంగాణ ప్రజలకు పిలుపు నిచ్చారు.



## విజయ భేరి విజయవంతం చేద్దాం

**ఆమనగల్లు, విశాల భారతి:**తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన తల్లి సోనియామ్మకు అండగా ప్రతి ఒక్కరూ నిలబడాలనీ టీపీసీసీ సభ్యుడు ఆయిళ్ల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఆమనగల్లులో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ మొదటి విజయభేరీ సభ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సెప్టెంబర్ 17న తుక్కుగూడలో విజయభేరిని విజయవంతం చేయాలన్నారు. ఆదరించి ఆశీర్వదించిన ఆడబిడ్డలకు తోడుగా నమ్మించి గొంతు కోసిన నయవంచకుని గుండెల్లో నిద్రపోయి కెసిఆర్ కు గుణపాఠం చెప్పాలని.. అందుకోసం ప్రతి ఒక్క కార్యకర్త విజయభేరి మహా సభలో భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలనీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ శ్రీపాతి శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నరసింహ, మండల అధ్యక్షుడు తెల్గమల్ల జగన్, మానయ్య, జిల్లా కార్యదర్శి కృష్ణ నాయక్, జిల్లా నాయకులు వెంకటయ్య, వస్పుల శ్రీశైలం, పర్వతాలు, ఖాదర్, బాబా, సురేష్ నాయక్, అలిమ్, శ్రీను, సురేష్, శేఖర్, సుదర్శన్, కరీం, మహేశ్, జంగయ్య, మహేష్, విజేందర్ ప్రసాద్ పాల్గొన్నారు.




## సీఎం కాన్వాయ్‌ని అడ్డుకోబోయిన బిజెవైయం నాయకులు

■ వెంటనే అదుపులోకి తీసుకున్న పోలీసులు

**ఆమనగల్లు, విశాల భారతి :** రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగుల పట్ల నిర్లక్ష్యం, వివక్ష చూపుతోందని.. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కుసంబంధించిన ప్రశ్న పత్రాలు లీకేజీలో ఉన్న పెద్దలను ప్రభుత్వం వదిలేస్తుందని ఆరోపిస్తూ.. ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఆమనగల్లు మీదుగా నాగర్ కర్నూలు జిల్లా నార్లాపూర్ వద్ద పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టు ప్రారంభించడానికి వెళ్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ కాన్వాయ్ ను బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి ఒగ్గు ప్రభాకర్ ఆధ్వర్యంలో బిజెపి, బిజెవైఎం నాయకులు అడ్డుకోబోయారు. ఆమనగల్లు పట్టణంలోని హైదరాబాద్ శ్రీశైలం జాతీయ రహదారిపై స్థానిక హెచ్.పీ గ్యాస్ ఏజెన్సీ వద్ద ముందుగా బీజేవైఎం నాయకులు ముఖ్యమంత్రి సెక్యూరిటీ కాన్వాయ్ కు అడ్డు తగిలారు. ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ బీజేవైఎం జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. అనంతరం ముఖ్యమంత్రి వ్యక్తిగత భద్రత సిబ్బంది వారిని పక్కకు నెట్టేశారు. అనంతరం బీజేవైఎం నాయకులను స్థానిక పోలీసులకు అప్పగించారు.



## పెద్ద సోమిరెడ్డి మృతి పార్టీకి తీరని లోటు

■ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య

**జఫర్ గడ్, విశాల భారతి :**మండలంలోని షాపల్లిలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ముచ్చ పెద్ద సోమిరెడ్డి మృతి చెందగా శనివారం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య సోమిరెడ్డి మృతదేహానికి పూలమాల వేసి తన ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పెద్ద సోమిరెడ్డి మృతి పార్టీకి తీరని లోటు అన్నారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ ఘనపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ గుజ్జరి రాజు, స్థానిక సర్పంచ్ మండల ఆండాలు యాదగిరి, మండల రైతు బంధు సమితి కో ఆర్డినేటర్ కడారి శంకర్, ఎంపీటీసిల ఫోరం మండల అధ్యక్షుడు చిలువేరు శివయ్య, స్టేషన్ ఘనపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెంతల రాజ్ కుమార్ పాల్గొన్నారు.

## బీఎస్పీ మహబూబాబాద్ జిల్లా ఇన్‌చార్జిగా అభినాయక్



**మహబూబాబాద్/ మరిపెడ, విశాల భారతి :** బీఎస్పీ మహబూబాబాద్ జిల్లా ఇన్‌చార్జిగా మరిపెడ మండలంలోని వాల్యతండా గ్రామానికి చెందిన తేజావత్ అభినాయక్ ను నియమించినట్లు బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. తేజావత్ అభినాయక్ గతంలో బీఎస్పీ డోర్నకల్ అసెంబ్లీ ఉపాధ్యక్షుడిగా డోర్నకల్ అసెంబ్లీ ఇన్‌చార్జిగా ప్రస్తుతం బీఎస్పీ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులుగా బాధ్యతలు నిర్వహిస్తు పార్టీ నిర్మాణంలో భాగంగా జిల్లా స్థాయిలో పార్టీని బలోపేతంకోసం చురుకుగా పనిచేస్తున్నందుకు బీఎస్పీ జిల్లా ఇన్‌చార్జిగా గా నియమించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా బీఎస్పీ జిల్లా ఇన్‌చార్జి తేజావత్ అభినాయక్ మాట్లాడుతూ.. నా మీద నమ్మకంతొ నాకు జిల్లా ఇన్‌చార్జిగా అవకాశం కల్పించిన బీఎస్పీ అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కి నా నియామకానికి సహాయ, సహకారాలు అందించిన రాష్ట్ర, జిల్లా, డోర్నకల్ అసెంబ్లీ, వివిధ మండలాల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా నిర్మాణంలో భాగంగా అందరికి అందుబాటులో ఉంటూ అందరిని కలుపుకొని నిరంతరం ఉద్యమిస్తానని అన్నారు



## విద్యార్థులు ఇంగ్లీష్ భాష స్కిల్స్ డెవలప్ చేసుకోవాలి

■ టిసిపిఎస్ఈఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హన్మండ్ల భాస్కర్

**సైదాపూర్, విశాల భారతి:**గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఇంగ్లీష్‌లాంగ్వేజ్ స్కిల్స్ డెవలప్ చేసుకుంటే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఆకునూర్ ఆంగ్ల ఉపాధ్యాయుడు, టిసిపిఎస్ఈఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హన్మండ్ల భాస్కర్ అన్నారు. మండలంలోని ఆకునూరు ఉన్నత పాఠశాలలో శనివారం స్వాతంత్ర దినోత్సవం, ఉపాధ్యాయ దినోత్సవం రోజున ఇంగ్లీషులో ఉపన్యసించిన తొమ్మిది మంది విద్యార్థులకు ఇంగ్లీష్ డిక్షనరీలను ప్రధానోపాధ్యాయులు అనురాధ చేతుల మీదుగా ఉచితంగా పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి హన్మండ్ల భాస్కర్ మాట్లాడుతూ విద్యార్థులు ఇంగ్లీష్ పట్ల భయం వీడాలని ఇష్టంతో చదవాలని అన్నారు. ఇంగ్లీష్ మీడియం విద్యార్థులు తెలుగు, హిందీ మినహా మిగతా నాలుగు సబ్జెక్టులు ఇంగ్లీషులోనే ఉంటాయని ఒక్క ఇంగ్లీష్ సబ్జెక్టుపై పట్టు సాధిస్తే ఇంగ్లీష్ తొ పాటు మిగతా సబ్జెక్టులపై పట్టు సాధించవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చిలప అనురాధ, బైరి సుధాకర్, గూడూరి రవీందర్ రెడ్డి, గోదారి సమ్మయ్య, శాంత కుమార్ సింగ్, కోట సమ్మయ్య, భక్తు రాజకుమార్, పోగుల విజయకుమార్, మాలతి, స్వర్ణలత, అంబికా రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## విజయభేరి సభను విజయవంతం చేయండి

■ కాంగ్రెస్ నాయకులు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు రాజిరెడ్డి



**సైదాపూర్, విశాల భారతి::**హైదరాబాద్‌లోని తుక్కుగూడలో జరిగే కాంగ్రెస్ పార్టీ విజయభేరి బహిరంగ సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ నాయకులు వెన్నంపల్లి సింగిల్ విండో మాజీ అధ్యక్షులు సారబుడ్ల రాజిరెడ్డి కోరారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ రాక్షస పాలన కొనసాగిస్తుందని, దీన్ని అంత మొందించడానికి కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోని యాగాంధీ సభ నిర్వహిస్తున్నారని తెలిపారు. నీళ్లు, నిధులు, నియామకాల కోసం కొట్లాడి తెచ్చుకున్న రాష్ట్రంలో నీళ్లు కేసీఆర్ ఫాం హౌజ్‌కు పోతున్నాయని, నిధులేమో ప్రాజెక్టుల పేరుతో కేసీఆర్ కుటుంబం దోచుకుంటుందని అన్నారు. నియామకాలు లేక యువతను నట్టేట ముంచిందన్నారు.

# ఓవైసీకి భయపడి కేసీఆర్ తెలంగాణ విమోచన దినం నిర్వహించడం లేదు



**నారాయణఖేడ్, విశాల భారతి:**నారాయణఖేడ్ లో తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా బిజెపి బైక్ ర్యాలీ నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేస్తూ జాతీయ జెండాలతో బిజెపి బైక్ ర్యాలీ నిర్వహించింది. తెలంగాణ ఉద్యమ సమయంలో విమోచన దినోత్సవాన్ని ఎందుకు నిర్వహించరు? అని అప్పటి ముఖ్యమంత్రి రోశయ్యని నిలదీసిన కేసిఆర్ నేడు సీఎం కుర్చీలో కూర్చున్నాక మాట ఎందుకు మార్చారని సంగప్ప మండిపడ్డారు. కేవలం ఓవైసీకి భయపడి సెప్టెంబర్ 17ను కేసీఆర్ సమైక్యత దినంగా ప్రకటించారని, దీన్ని ప్రజలు ఎట్టి పరిస్థితుల్లో అంగీకరించరని సంగప్ప అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించక పోవడంతో కేంద్ర ప్రభుత్వమే నిర్వహిస్తోందని సంగప్ప చెప్పారు. ఆదివారం పరేడ్ గ్రౌండ్ లో కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జరుగుతున్న విమోచన ఉత్సవాల్లో కేంద్ర హోం మంత్రి అమిత్ షా ముఖ్య అతిథిగా పాల్గొంటున్నారని, ఆ బహిరంగ సభలో భారీ సంఖ్యలో పాల్గొనాలని సంగప్ప పిలుపునిచ్చారు. కర్ణాటక, మహారాష్ట్రలో విమోచన దినోత్సవం నిర్వహిస్తుంటే కేసీఆర్ కు వచ్చిన అభ్యంతరం ఏంటని మాజీ ఎమ్మెల్యే విజయ్ పాల్ రెడ్డి ప్రశ్నించారు. ఈ ర్యాలీలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మారుతి రెడ్డి, బిజెపి నారాయణఖేడ్ అసెంబ్లీ కన్వీనర్ రజనీకాంత్, సీనియర్ నాయకులు సాయిరాం, సంజుపాటిల్, సాయి పటేల్, రాజు గౌడ్, కాశీనాథ్ ముదిరాజ్, సతీష్, వెంకట్ రెడ్డి, ఈశ్వరప్ప నగిరేశం తదితరులు పాల్గొన్నారు.

# నేడు 'విప్లవాల ఆస్తివమ్మ' ఫుల్ సాంగ్' రిలీజ్

■ **గేయ రచయిత నాగిళ్ల శంకర్**



**చండూర్ , విశాల భారతి:** చాకలి ఐలమ్మ (చిట్యాల ఐలమ్మ) సంఘం చైర్మన్‌నాగిళ్ల శంకర్ ఆధ్వర్యంలో తెలంగాణ వీరనారి ఐలమ్మపై రూపొందిన 'విప్లవాల ఆస్తివమ్మ' పాట ఇప్పటికే టీజర్‌రిలీజ్‌కాగా, ఆదివారం ఫుల్‌సాంగ్ రిలీజ్ చేస్తామని గేయ రచయిత శంకర్‌తెలిపారు. శనివారం ఆయన సంఘం కోఆర్డినేటర్ పగిళ్ల సందీప్‌తో కలిసి మీడియాతో మాట్లాడారు. సెప్టెంబర్ 17 సందర్భంగా పాలకుర్తిలోని ఐలమ్మ విగ్రహం వద్ద ఫుల్‌సాంగ్‌రిలీజ్‌చేస్తామని చెప్పారు. చాకలి ఐలమ్మ భూస్వాములు, పెత్తందారులు దేశముఖ్ ల ఆగడాలపై తిరుగుబాటు జెండా ఎగరవేసి ప్రజల పక్షాన నిలిచిందన్నారు. చిట్యాల ఐలమ్మ 'తిరగబడ్డ నేలపైన.. ఎదిరించిన యెదల పైన అమ్మ నడియాడిన నేలపైన.. విప్లవాల అగ్గి రాజేసిన పాలకుర్తిలోనే పాట విడుదల చేస్తామన్నారు. ఈ పాటకు ప్రముఖ గేయ రచయిత రాచకొండ రంగన్న లిరిక్స్ అందించగా.. చంద్రశేఖర్ ఆజాద్ ఆలపించారు. కావున చాకలి ఐలమ్మ ఆశయ వారసులు, అభిమానులు ,తెలంగాణ ఉద్యమకారులు భారీ సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని సక్సెస్‌చేయాలని పిలుపునిచ్చారు.



# సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడికి ఘనంగా సన్మానం

**సైదాపూర్, విశాల భారతి:**ఇటీవల సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు వెన్కేపల్లి సర్పంచ్ కొండ గణేష్ ను తాహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ దూరం మంజుల, ఎంపీపీ కార్యాలయంలో ఎంపీపీల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు సారబుడ్ల ప్రభాకర్ రెడ్డి, పోలీస్ స్టేషన్లో ఎస్సై జన్ను ఆరోగ్యం విడివిడిగా సన్మానం చేశారు. అనంతరం స్వీట్ లు తినిపించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ల ఫోరం మండల ఉపాధ్యక్షురాలు పైడిమల్ల సుశీల తిరుపతి గౌడ్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు సోమారపు రాజయ్య, గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.



# సిసి రోడ్లు వేశారు.. మరమ్మత్తులు మరిచారు

**ఆమనగల్లు, విశాల భారతి:**ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని తొమ్మిదివ వార్డులో టియుఎఫ్ఐడిసి నిధులతో రూ.80లక్షల వ్యయంతో కాంట్రాక్టర్ ఆధ్వర్యంలో సిసిరోడ్లు నిర్మించారు. అయితే విద్యా నగర్ కాలనీ ప్రవేశపు దారిలో ఉన్న డ్రైనేజీ పై కప్పు వేయడం మరవడంతో విద్యానగర్ కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని కాలనీ అధ్యక్షులు ఎంఎ పాషా తెలిపారు. ఈ సమస్యను కౌన్సిలర్ సోనీ, కమిషనర్ శ్యాంసుందర్ పట్టించుకుని పరిష్కరించాలని సూచించారు. ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ విద్యానగర్ కాలనీను దత్తత తీసుకొని అభివృద్ధి చేస్తామని చెప్పడం జరిగిందని.. ఆ హామీని నిలబెట్టుకోవాలని కోరారు. మున్సిపల్ సిబ్బంది కూడా పారిశుధ్య నిర్వహణలో తగు జాగ్రత్తలు పాటించాలని లేనిచో పందులు, దోమలు స్వైర విహారం చేత ప్రజలు అనారోగ్య బారిన పడే అవకాశం ఉన్నట్లు.. దీనికి సంభందించి తగు చర్య తీసుకోవాసిందిగా కాలనీ వాసులు కోరుతున్నారన్నారు.



# గ్రామానికి పేరు తేవడం అభినందనీయం

**బాల్కొండ, విశాల భారతి:**బాల్కొండ నియోజకవర్గం భీమ్‌గల్ మండలం పిప్రి గ్రామానికి చెందిన పోస్టు మెన్ ఎస్కె అప్సర్.. పోస్టల్ శాఖ ద్వారా అత్యధిక ఖాతాలు ఓపెనింగ్ చేయించి దేశంలో ప్రథమ స్థానంలో నిలిచి గ్రామానికి పేరు తేవడం అభినందనీయం అని గ్రామ సర్పంచ్ ఎస్పీ ప్రవీణ్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు పోస్ట్ మెన్ అప్సర్ ను పూలమాల, శాలువాతో సత్కరించి మెమోంటో అందజేశారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ తపాలా శాఖ ద్వారా ఖాతాలను ఓపెనింగ్ చేయించి తెలంగాణ నుండి దేశంలో ప్రథమ స్థానంలో నిలవడం అభినందనీయం అని అన్నారు. తన ఉద్యోగ విధి నిర్వహణలో గ్రామస్తులతో పాటు ఇతర గ్రామాల ప్రజలకు నాణ్యమైన సేవలు పోస్టల్ శాఖ ద్వార అందిస్తున్న పోస్ట్ మెన్ ఇతర ఉద్యోగులకు ఆదర్శం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తాంసా రాజేశ్వర్, అరిగేల స్వామి, రాజేందర్ గౌడ్, హబీబ్, సుదర్శన్ గౌడ్, పడాల దాస్, భీమర్తి రాజేశ్వర్, దినేష్ గౌడ్, రాజు, దేవదాస్, రమేష్, పెండ భోజన్న పంచాయతీ కార్యదర్శి శేఖర్ తదితరులు పాల్గొన్నారు



# తెలంగాణ సంప్రదాయానికి ప్రతీక కోలాటం

**దేవరకొండ, విశాల భారతి:** తెలంగాణ సాంప్రదాయానికి ప్రతీక కోలాటం అని దేవరకొండ ఎమ్మెల్యే నల్గొండ జిల్లా బీఆర్ఎస్‌పార్టీ అధ్యక్షుడు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. శనివారం దేవరకొండ మండలం తెలుగుపల్లి గ్రామంలో కోలాటం నేర్చుకున్న మహిళలకు చీరలను ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పంపిణీ చేశారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కళలను వెలికితీయడం జరిగిందని ఎమ్మెల్యే అన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్, బిఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేముల రాజు, మండల కార్యదర్శి చాట్ల రాములు,బిఆర్ఎస్ వి నియోజకవర్గ అధ్యక్షుడు బొడ్డుపల్లి కృష్ణ, మైనంపల్లి ప్రవీణ్, దగ్గు లింగమయ్య, ఏకుల పర్వతాలు, బయ్య పెద్దయ్యా,ఏశమోని లింగయ్య, తదితరులు పాల్గొన్నారు



# కాంగ్రెస్‌విజయభేరి' ని సక్సెస్ చేయాలి

■ **కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్ చార్జి రామాంజనేయులు గౌడ్**

**భువనగిరి టౌన్, విశాల భారతి :**రేపు మహేశ్వరం నియోజకవర్గంలోని తుక్కుగూడలో జరిగే కాంగ్రెస్‌విజయభేరిని సక్సెస్‌చేయాలని భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి పంజాల రామాంజనేయులు గౌడ్ పిలుపునిచ్చారు. శనివారం భువనగిరి పట్టణంలోని పార్టీ ఆఫీస్ లో ఇందిరా భవన్ లో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ చేతుల మీదుగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో చేయబోయి పథకాలను కార్యక్రమాలను ఐదు గ్యారంటీ స్కీములను విడుదల చేయనున్నామని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎంపీ ఎనుముల రేవంత్ రెడ్డి, భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి పిలుపు మేరకు భువనగిరి నియోజకవర్గం నుంచి 500 వాహనాలలో పెద్ద ఎత్తున కార్యకర్తలను ప్రజలను తరలిస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు బర్రె జహంగీర్, ఎలిమినేటి కృష్ణారెడ్డి, బండారు ఆగమయ్య గౌడ్, శ్రీనివాస్ గౌడ్, దర్గాయి హరిప్రసాద్, గోద రాహుల్ పాల్గొన్నారు.



# పంపు హౌస్ ప్రారంభోత్సవానికి పోటెత్తిన జనం

**ఆమనగల్లు, విశాల భారతి:**తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించిన పాలమూర్ రంగారెడ్డి ప్రాజెక్ట్ పంపు హౌస్ ప్రారంభోత్సవానికి ఆమనగల్లు, కడ్తాల్, తలకొండపల్లి, మాడ్గుల మండలాల నుండి బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గోన్నారు.



# చట్టసభల్లో మహిళా బిల్లును ఆమోదించాలని ఆందోళన

**మణుగూరు, విశాల భారతి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు పిలుపు మేరకు మహిళా బిల్లును ఆమోదించాలని డిమాండ్‌చేస్తూ పినపాక నియోజకవర్గ మహిళా విభాగం ఆధ్వర్యంలో మణుగూరు బీఆర్ఎస్ పార్టీ ఆఫీస్ నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు ఆందోళన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మహిళ ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ తరతరాలుగా కులవృత్తులను నిర్వహిస్తూ దేశ సంపద సృష్టిలో కీలక భూమిక పోషిస్తున్న బీసీలకు చట్టసభల్లో సముచిత ప్రాధాన్యం కల్పించాల్సిన అవసరం ఉన్నది. మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణించినప్పుడే ఏ దేశమైనా అభివృద్ధి పథంలో పయనిస్తుందనీ అన్నారు. అందువల్ల ఓబీసీలు, మహిళలకు రిజర్వేషన్లు అమలయ్యేలా పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో బిల్లులు పెట్టి ఆమోదించాలి. ఓబీసీ, మహిళా బిల్లులను పార్లమెంటులో ప్రవేశపెట్టే దిశగా మహిళా సంక్షేమం, బీసీల అభ్యున్నతి కోసం బీఆర్ఎస్ పార్టీ కట్టుబడి ఉన్నదని, దేశవ్యాప్తంగా వారి హక్కులను కాపాడేందుకు కేంద్రాన్ని ఎప్పటికప్పుడు తన గళాన్ని వినిపిస్తునే ఉంటుందని పినపాక నియోజకవర్గ బీ ఆర్ ఎస్ పార్టీ మహిళ ప్రజా ప్రతినిధులు స్పష్టం చేశారు. ఈ అంశాలను ఎంపీలు ఉభయ సభల్లో లేవనెత్తి చట్టసభల్లో 33 శాతం బీసీ రిజర్వేషన్, 33 శాతం మహిళా రిజర్వేషన్ బిల్లు రెండింటినీ ఈ నెల 18 నుంచి నిర్వహించనున్న పార్ల మెంటు ప్రత్యేక సమావేశాల్లో ఆమోదించాలని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ కేంద్రప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు ప్రధాని నరేంద్రమోదీకి ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్ రావు లేఖ రాశారు. గట్టిగా పోరాడాలని దిశానిర్దేశం చేశారు.ముందుకు నడిపించాల్సిన బాధ్యత కేంద్రానిదే తరతరాలుగా కుల వృత్తులను నిర్వహిస్తూ దేశ సంపద సృష్టిలో కీలక భూమిక పోషిస్తున్న బీసీలకు చట్ట సభల్లో సముచిత ప్రాధాన్యం కల్పించాల్సిన అవసరం ఉన్నదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పినపాక నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ మహిళా ప్రజాప్రతినిధులు మహిళా కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల సంక్షేమానికి కృషి చేస్తున్న ప్రభుత్వం'

**మునగాల, విశాల భారతి:**విద్యార్థుల సంక్షేమానికి అన్ని రకాలుగా కృషిచేస్తూ.. కేసీఆర్ సర్కార్‌దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందని బీఆర్ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షుడు పాషా అన్నారు. శనివారం మండల కేంద్రంలోని స్థానిక జడ్పీ హైస్కూల్‌లో అల్పాహార పథకం ప్రకటనపై హర్షం వ్యక్తం చేస్తూ బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ఆదేశాల మేరకు కేసీఆర్‌ఫొటోకు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పాషా మాట్లాడుతూ గడిచిన తొమ్మిదిన్నర ఏళ్లలో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత నాటి నుండి నేటి వరకు విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను తీసుకొచ్చిందని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర విద్యార్థి లోకం కేసీఆర్ ప్రభుత్వ సంక్షేమ పథకాలకు జై కొడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ కోదాడ పట్టణ అధ్యక్షుడు వంశీ నాని, మునగాల మండల అధ్యక్షుడు బెల్లంకొండ ఉపేందర్, జానీ, సాయి, మహేశ్, రియాజ్, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# పర్యావరణ పరిరక్షణ పట్ల అవగాహన

**ఆర్మూర్, విశాల భారతి:**శనివారం ఆర్మూర్ లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళా గురుకుల డిగ్రీ కళాశాలలో, డిగ్రీ విద్యార్థినిలు మట్టి గణపతి విగ్రహాలను తయారుచేసి ఆర్మూర్ మున్సిపల్ చైర్ పర్సన్ పండిత్ వినీత పవన్, మున్సిపల్ కౌన్సిలర్ వరలక్ష్మికి అందజేశారు. దగ్గరలో ఉన్న కొన్ని కుటుంబాలకు మట్టి గణపతులను అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ధనవేని మాట్లాడుతూ మట్టి గణపతులను వాడాలని.. పర్యావరణాన్ని పరిరక్షించాలని కోరారు. విద్యార్థినుల సృజనాత్మకతను పర్యావరణం పట్ల విద్యార్థులకు ఉన్న నైపుణ్యాన్ని కొనియాడారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

# వినాయక నవరాత్రి ఉత్సవాలకు పటిష్టమైన భద్రత



**భద్రాద్రి కొత్తగూడెం, విశాల భారతి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ ఆఫీస్‌లోని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా పోలీస్ అధికారులతో శనివారం ఎస్పీ నేర సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గణేశ్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని గణేశ్‌మండపాలను ఏర్పాటు చేసే ఉత్సవ కమిటీలతో సమావేశాలు ఏర్పాటు చేసి వారికి రూల్స్ వివరించాలని సూచించారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి నిమజ్జనానికి భద్రాచలం వద్ద గోదావరి నదికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. నిమజ్జన ఊరేగింపుగా వెళ్లే సమయాల్లో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడకుండా రూట్ మ్యాప్ లను సిద్ధం చేసుకోవాలని తెలిపారు.రౌడీ షీటర్లు,అసాంఘిక శక్తుల కార్యకలాపాల పట్ల ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. పండుగల సమయాల్లో మరియు సాధారణంగా ఎక్కువ రోజులు ఇంటికి తాళం వేసి దూరప్రాంతాలకు వెళ్లే వారు జిల్లా "నిఘా నేత్రం" 7992123234 నంబరుకు వారి పేరు,ఇంటి చిరునామా,జీపిఎస్ లొకేషన్ ను వాట్సాప్ ద్వారా పంపి పోలీసులకు సమాచారం అందిస్తే ఆ పరిసర ప్రాంతాల్లో పోలీస్ పెట్రోలింగ్ ను ముమ్మరం చేస్తామని తెలియజేసారు.ఈ విధంగా చేయడం ద్వారా దొంగతనాలు జరగకుండా నివారించవచ్చని అన్నారు. అనంతరం జిల్లా వ్యాప్తంగా పలు పోలీస్ స్టేషన్లలో పెండింగ్లో ఉన్న కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.గంజాయి రవాణా,మట్కా,క్రికెట్ బెట్టింగులకు పాల్పడే వారిపై ఉక్కుపాదం మోపాలని తెలియజేసారు.అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రజలు సమావేశంలో భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్, పాల్వంచ డిఎస్పీ వెంకటేశ్, మణుగూరు డీఎస్పీ రాఘవేంద్రరావు, ఇల్లందు డీఎస్పీ రమణ మూర్తి, డీసీఆర్బీ డీఎస్పీ మల్లయ్యస్వామి, సైబర్ క్రైమ్స్ డీఎస్పీ కృష్ణయ్య జిల్లాలోని సీఐలు,ఎస్సైలు పాల్గొన్నారు.



# సీఎం కెసిఆర్, ఎమ్మెల్యే జీవన్ రెడ్డి చిత్రపటాలకు పాలభిషేకం

**ఆర్మూర్, విశాల భారతి:**నందిపేట మండల కేంద్రంలోని శనివారం మోడల్ స్కూల్ లో బారాస యువజన విభాగం ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్, ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బారాస యువజన విభాగం జిల్లా అధ్యక్షులు అభిలాష్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన విద్యార్థులకు అల్పాహార పథకం ప్రవేశపెట్టడంతో హర్షం వ్యక్తం చేశారు. బారాస ప్రభుత్వం ఎల్లప్పుడూ విద్యార్థులకు అండగా ఉంటుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు అల్లరి ప్రశాంత్, డీకంపల్లి ప్రశాంత్, సాగర్, నవీన్, గంగాధర్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.



## సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరిక

**ఆర్మూర్, విశాల భారతి:**బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఆర్మూర్ మండలంలోని మగ్గిడి గ్రామానికి చెందిన యువకులు ఆర్మూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ రాజేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.

## సంక్షేమ పథకాలు అర్హులైన పేదలకు ఇవ్వాలి

**నూతనకల్, విశాల భారతి** : రాష్ట్రంలో ప్రవేశపెట్టిన దళిత బంధు, బీసీ బంధు, మైనార్టీ బందు, గృహలక్ష్మి, డబుల్‌బెడ్ రూమ్ పథకాలను బీఆర్ఎస్‌కార్యకర్తలకే ఇవ్వడం సరియైన పద్ధతి కాదని ,అధికారం పార్టీ నేతలు తప్పుడు ఆలోచనను మానుకోవాలని సీపీఎం మండల కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి హెచ్చరించారు. శనివారం సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో నూతనకల్ తహసీల్దార్ ఆఫీస్ ముందు అర్హులైన పేదలందరికీ దళిత బంధు, బీసీ బందు, గృహలక్ష్మిఇండ్లు, డబుల్‌బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని, కేవలం అధికార పార్టీ కార్యకర్తలకే ఇవ్వడని నిరసిస్తూ ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అనేక సంక్షేమ పథకాలు మొత్తం బీఆర్ఎస్ కార్యకర్తలకు వర్తింపజేసే విధానాన్ని మార్చుకొని అర్హులైన పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు వర్తింపజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.




అందుకే బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాల పై దళితులు, బీసీలు, మైనార్టీలు, పేదలు, అందరిని కలుపుకొని ప్రభుత్వానికి కనువిప్పు కలిగే విధంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అర్హులైన పేదలకు దక్కాల్సిన సంక్షేమ పథకాలను దొడ్డి దారిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు ఇచ్చే హక్కు ఎవరు కల్పించాలని ప్రశ్నించారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్నితాసిల్దార్ కు సమర్పించారు.ఈ కార్యక్రమంలోసిపిఎం మండల కమిటీ సభ్యులుఅలి పురం సంజివ రెడ్డి, బొజ్జ శీను, గజ వెలై శీను, కుసు సైదులు, గజ వె లికిష్ణరెడ్డి, జటంగా లింగయ్య, ఇరుగు రమేష్, సామవెంకటరెడ్డి, బాణాలవిజయ్,గజ వెల్లి సాయి రెడ్డి, సామదామోద ర్రెడ్డి, నరేష్, అలి పురం శీని వాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## రేషన్‌షాప్‌ప్రారంభించిన తహసీల్దార్

**నడిగూడెం, విశాలభారతి:**మండలం కేంద్రంలో 4వ నెంబర్ గల రేషన్‌షాపు తహసీల్దార్‌టి. నాగేశ్వరరావు శనివారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో నాలుగో నెంబర్ గల చౌక ధరల దుకాణం ఖాళీ ఏర్పడటంతో 2023 ఏప్రిల్ 25వ తేదీన నిర్వహించిన రాత పరీక్ష ఆధారంగా వచ్చిన మార్కులను పరిగణలోనికి తీసుకొని ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక అయిన మేరె కల్పన ను డీలర్ గా బాధ్యతలు చేపట్టినట్లు తెలిపారు. షాప్ నెంబర్ నాలుగు పరిధి లో 690 రేషన్ కార్డులు ఉండగా 104 క్వింటాల.60 కేజీల బియ్యం కేటాయిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గడ్డం నాగలక్ష్మి మల్లేష్ యాదవ్, రేషన్ డీలర్ల సంఘం మండల అధ్యక్షుడు వరికల రమేష్, డీలర్ కడప మాధవి,బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి బడేటి చంద్రయ్య, మాజీ సర్పంచ్ దున్న సుధాకర్,నాయకులు బొల్లం శ్రీను, దాసరి శీను, జలీల్, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కాసాని పుల్లయ్య, ప్రధాన కార్యదర్శి బోనగిరి ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ పార్టీకి రెక్యాతండా గుర్తుకు రాలేదా..?

**ఆమనగల్లు, విశాల భారతి**:పాలమూర్, రంగారెడ్డి ప్రాజెక్ట్ ప్రారంభానికి కడ్తాల్ మండలం నుంచి అన్ని పంచాయితీల నుంచి బిఆర్ఎస్ నాయకులు వెళ్లారు. కాని రెక్యాతండా సర్పంచి హరిచంద్ నాయక్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా పార్టీ ప్రతినిధులు మా పంచాయితీని దూరం పెట్టడం సరికాదన్నారు. బిఆర్ఎస్ పార్టీకి రెక్యాతండా గుర్తుకు రాలేదా అని రేఖ్యాతండా సర్పంచ్ హరిచంద్ నాయక్ అన్నారు. పాలమూర్ రంగారెడ్డి ప్రాజెక్ట్ ప్రారంభానికి అన్ని పంచాయితీలకు ఆర్టీసీ బస్సులు పంపిన రెక్యాతండాకు ఎందుకు పంపలేదని, గత కొన్ని ఏళ్లుగా బిఆర్ఎస్ పార్టీ బలోపేతం లక్ష్యంగా కృషి చేసిన మండలంలో పోగ్రామ్ లు జరిగిన రెక్యాతండా సర్పంచికి చెప్పడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సుజాత జగన్ నాయక్, మాజీ ఉప సర్పంచి రాములు నాయక్, వార్డు సభ్యులు శ్రీను, కో అప్షన్ సభ్యుడు రమేష్, యూత్ అధ్యక్షుడు జైపాల్, బీమా, పాల్గొన్నారు.



## బూత్ ఏజెంట్ పత్రాలను ఆర్డిఓకి అందించిన కాంగ్రెస్ నాయకులు

**నారాయణఖేడ్, విశాల భారతి:**నారాయణఖేడ్ నియోజకవర్గంపీసీసీ పిలుపు మేరకు పీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు, మాజీ ఎంపీ సురేష్ షేట్కార్, పీసీసీ ఉపాధ్యక్షులు సంజీవ్ రెడ్డి ఆదేశాల మేరకు నారాయణఖేడ్ నియోజకవర్గంలోని అన్ని మండలాల అధ్యక్షులు వారి పరిధిలోని గ్రామంలో కాంగ్రెస్ నాయకుల సమక్షంలో బూత్ ఏజెంట్ లను ఎన్నుకొన్నారు. అనంతరం వాటికి సంబదించిన బూత్ ఏజెంట్ పత్రాలను యువ నేత సాగర్ షేట్కార్, తాహిర్ అలీ, సాయిలు, మాణిక్ రావు, పటేల్, RDOకి అందించారు. ఇందులో సుభాష్ పటేల్, రవీందర్, శివ కుమార్, రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు.





## అధికారులను కలిసిన పాస్టర్స్ నూతన కమిటీ

**ఆర్మూర్, విశాల భారతి:**ఇటీవల నూతనంగా ఎన్నికైన ఆర్మూర్ మండల పాస్టర్ ప్రకాష్, అసోసియేషన్ సభ్యులు.. ఆర్మూర్ పట్టణంలోని మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ చౌహన్, ఏసిపి జగదీష్ చందర్, తాహసిల్దార్ శ్రీధర్ లను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అధికారులను శాలువాతో సన్మానించి, రానున్న రోజుల్లో ఎమ్మెల్యే జీవన్ రెడ్డి సహకారంతో క్రైస్తవుల సంక్షేమం కోసం చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాల్లో సహకారాన్ని అందించాల్సిందిగా నూతన అధ్యక్షుడు పాస్టర్ ప్రకాష్ కోరారు. నూతన అధ్యక్షుడు ప్రకాష్ తో పాటు కార్యవర్గ సభ్యులను అధికారులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు దైవచితం, కోశాధికారి షద్రక్, ఉప కోశాధికారి రాకేష్, వర్కింగ్ కమిటీ మధుకర్ సలహాదారులు ఇమ్మానియేల్ తో పాటు పలువురు పాస్టర్లు పాల్గొన్నారు.



## ప్రధాని మోడీ సమగ్ర అభివృద్ధికి నారాయణఖేడ్ రోడ్డు ఒక నిదర్శనం

**నారాయణఖేడ్, విశాల భారతి:**జుక్కల్ లో బిజెపి సమావేశం ముగించుకొని హైదరాబాద్ వెళుతున్న బిజెపి జాతీయ, రాష్ట్ర నాయకులను నిజాంపేటలో రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీ జెనవాడే సంగప్ప ఆహ్వానించారు. నిజాంపేట్ చౌరస్తాలో సంగప్ప ఇచ్చిన తేనీటి విందులో బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు శ్రీ జితేందర్ రెడ్డి, ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి శ్రీ ఎస్ కుమార్, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు శ్రీ కొప్పు బాషా, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీ విట్టల్ పాల్గొన్నారు. ఈ నాయకులందరినీ సంగప్ప ఆహ్వానించి శాలువాతో సత్కరించారు. నారాయణఖేడ్ లో రాజకీయ పరిస్థితులపై జితేందర్ రెడ్డి అడిగి తెలుసుకున్నారు. సంగారెడ్డి నాందెడ్ హైవే వల్ల నారాయణఖేడ్ లో జరిగిన అభివృద్ధిని జితేందర్ రెడ్డికి వివరించారు. మోడీ నేతృత్వంలో దేశ సమగ్ర అభివృద్ధి ఏవిధంగా జరుగుతుందో దానికి నారాయణఖేడ్ ఒక ఉదాహరణ అని ఆయన అన్నారు. ఈ సమావేశంలో బిజెపి సీనియర్ నాయకులు సాయిరాం, గుర్రపు నరేందర్, సుధాకర్, సంజయ్ పాటిల్, రాజు గౌడ్, పట్నం మాణిక్, సాయి, అజయ్, సతీష్, మహిపాల్, వెంకట్ రెడ్డి, భుమ్ రాజ్ తదితరులు ఉన్నారు.



## ఐమాక్స్ లైటుకు నిధులు మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేసిన నేతలు

**ఆర్మూర్, విశాల భారతి:**నందిపేట్ మండలంలోని ఉమ్మెడ, బాద్గుణ గ్రామలలో ఐమాక్స్ లైట్ లను శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ మక్కూర్ మనోజ్ రావ్ మాట్లాడుతూ ఆర్మూర్ ఎమ్మెల్యే, పియుసి చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ నిజామాబాద్ అధ్యక్షులు జీవన్ రెడ్డి సహకారంతో నిజామాబాద్ జిల్లా పరిషత్ చైర్మన్ దాదన్న విట్టల్ రావు నిధుల నుండి ఐమాక్స్ లైట్ కోసం నిధులు మంజూరు కావడంతో ధన్యవాదాలు తెలిపారు. వాటిని ఉమ్మెడ, భాద్గుణ గ్రామలలో ప్రారంభించి హర్షం వ్యక్తం చేశారు. ఎంపీటీసీ కృషి వలన ఐమాక్స్ లైట్లు రావడంతో గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాముడ పోశెట్టి, లిఫ్ట్ చైర్మెన్ ఉప్పరి ఓంకార్, గ్రామ శాఖ బిఆర్ఎస్ అధ్యక్షులు ఉప్పరి భుమేష్, గంగాధర్, రాజు , సాయ రెడ్డి, మహేష్, నాయకులు కార్యకర్తలు , గ్రామస్తులు పాల్గొన్నారు.



## పెరటి కోళ్ల పెంపకం ద్వారా ఆర్థికాభివృద్ధి

■ కేవీకే ప్రోగ్రాం కోఆర్డినేటర్ బి.లవకుమార్

**గరిడేపల్లి, విశాల భారతి :** పెరటి కోళ్ల పెంపకం ద్వారా ఆర్థికంగా అభివృద్ధి సాధించవచ్చునని కేవీకే ప్రోగ్రాం కోఆర్డినేటర్ బి.లవ్ కుమార్ అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం గడ్డిపల్లి గ్రామంలో గల కృషి విజ్ఞాన కేంద్రంలో ఐసీఏఆర్ అటారీ,హైదరాబాద్ సంస్థ ఆర్థిక సహకారంతో గిరిజన రైతులకు పెరటి కోళ్లను ఉచిత పంపిణీ చేసే కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి లేని రైతులు ఈ పెరటి కోళ్ళను పెంచుకోవడం ద్వారా మంచి పోషకాహారం లభిస్తుందని, గ్రుడ్ల ఉత్పత్తి,మాంసపు ఉత్పత్తిని సాధిస్తామని అన్నారు.అంతేకాకుండా సొంతం ఇంటి అవసరాలకు వాడుకోవచ్చు అన్నారు. కోళ్లను,గుడ్లను అమ్మడం ద్వారా ఆర్థికంగా ఎదగవచ్చని అన్నారు.కె.వి.కె గృహ విజ్ఞాన శాస్త్రవేత్త ఎన్ సుగంధి మాట్లాడుతూ గిరిజన ప్రణాళికలో భాగంగా ఎంపిక చేసిన రైతులకు ఈ పెరటి కోళ్ళను ఉచితంగా అందజేస్తున్నమని నాటు కోళ్లలాగానే వీటిని పెంచుకొని అధిక గుడ్లు అధిక మాంసంను పొందవచ్చునని తెలిపారు.అలాగే వాటి ఆహారంకై తీసుకోవాల్సిన చర్యలను వివరించారు.ఈ కార్యక్రమంలో కె వి కె శాస్త్రవేత్తలు మరియు కట్టెల శ్రీను,నరేందర్ నాయక్,సందీప్ నాయక్, జయరాజ్ , కల్యాణి, లక్ష్మి,జయమ్మ,70 మంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

## విజయభేరి సభను విజయవంతం చేయండి

**ఆమనగల్లు, విశాల భారతి:**ఈ నెల 17న కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హైదరాబాద్ తుక్కుగూడలో జరిగే విజయ భేరి సభను విజయవంతం చేయాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహా, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జగన్ కోరారు. విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. హైదరాబాద్ లో తొలిసారిగా 10 లక్షల మందితో భారీ బహిరంగ సభను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సభలో కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, సీడబ్ల్యూసీ సభ్యులు



వస్తారని తెలిపారు. ఈసభకు ఆయా మండలాల నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.



## మట్టి వినాయకుల విగ్రహాలు పంపిణీ

**నారాయణఖేడ్, విశాల భారతి:**నారాయణఖేడ్ రాజీవ్ గాంధీ చౌరస్తాలో వినాయక చవితి సందర్భంగా మట్టి వినాయకులను పూజించాలి అనే నినాదంతో మట్టి వినాయకులను అందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రుబిన నాజిబ్, వైస్ చైర్మన్ పరశురాం, కౌన్సిలర్ అభిషేక్ షట్కర్, కోమూ శేకర్, గోపాల్ పాల్గొన్నారు.

## వినాయక విగ్రహాల ఏర్పాటుకు పర్మిషన్లు తప్పనిసరి

■ ఎస్సై సీహెచ్ నరేశ్

**నూతనకల్, విశాల భారతి :** మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో ఈనెల 18 నుండి నిర్వహించే గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా వినాయక విగ్రహాల ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరి తీసుకోవాలని నూతనకల్ ఎస్సై సిహెచ్ నరేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలోని యువకులు ,భక్తులు తాము ఏర్పాటు చేసే వినాయక మండపాలకు విగ్రహాల ఏర్పాటుకు తప్పకుండా అనుమతులు తీసుకోవాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలను జరుపుకోవాలని సూచించారు. మండపాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగిన మండపాల నిర్వహకులే బాధ్యత వహించాలని, వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.




## 'మాదిగలది న్యాయమైన పోరాటం'

**భద్రాచలం, విశాల భారతి:**కొనసాగుతున్న ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ దీక్షలో కనుకు శ్రీనివాస్ మాదిగ కారుమంచి సతీష్ మాదిగ, తోకల దుర్గాప్రసాద్ మాదిగ, పింగిలి నాగరాజు మాదిగ పొట్ట పింజర ప్రకాష్ మాదిగ ముప్పటి శివ మాదిగ కూర్చున్నారు.ఈ దీక్షలను ఉద్దేశించి రమణయ్య మాదిగ మాట్లాడుతూ ఎస్సీ వరికరణకు చట్టం చేసే బాధ్యత కేంద్ర ప్రభుత్వం ప్రతిపక్ష పార్టీల బాధ్యతని అని అన్నారు మాదిగల పోరాటం న్యాయమైన పోరాటమని ఎస్సీ వర్గీకరణ అనేది ఎస్సీ ఉపకులాలకు అభివృద్ధి సాధ్యమవుతుందని చెప్పారు. దీనికి నిదర్శనం గతంలో 2000 సంవత్సరంలో నుండి 2004లో జరిగిన అభివృద్ధి నిదర్శమని అన్నారు. కొమ్మ గిరి వెంకటేశ్వర్లు మాదిగ బొక్క రాంబాబు మాదిగ రమణయ్య మాదిగ తదితరులు దీక్షలో పాల్గొన్నారు.



## ప్రశ్నించిన వారిపై కేసులు పెడ్తరా?

■ ఆదివాసీ నాయకుడు పూనెం సాయి దొర

**నూగూరు/ వెంకటాపురం, విశాల భారతి:** ఆదివాసీ విద్యార్థులకు విద్యను అందించాలంటూ బర్లగూడెం సర్పంచ్ కొర్సా నరసింహమూర్తి ప్రశ్నిస్తే, ఆయనపై కేసులు ఎలా నమోదు చేస్తారని ఐటీడీఏ ఆఫీసర్లను ఆదివాసీ రాష్ట్ర సీనియర్ నాయకులు పూనెం సాయి దొర ప్రశ్నించారు. శనివారం మండల కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ఆవరణలో ఆదివాసుల ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. గిరిజన పాఠశాలలో 51 మంది విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుడు బోధించడంతో విద్యార్థులకు సరైన విద్య అందడం లేదంటూ ఏటూరు నాగారం ఐటీడీఏ ముందు ధర్నా నిర్వహించి, ఐటీడీఏ అధికారులను ప్రశ్నించిన బర్లగూడెం సర్పంచ్ నరసింహమూర్తి పై ఐటీడీఏ అధికారులు అక్రమంగా కేసు నమోదు చేయడంపై మండిపడ్డారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రశ్నించిన బర్లగూడెం సర్పంచు నరసింహమూర్తి పై అక్రమ కేసును వెంటనే ఉపసంహరించుకోకపోతే ఆదివాసి సంఘాలు మరియు సమాజమంతా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఆయన అధికారులను హెచ్చరించారు. విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యంతో ఆదివాసి విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారని వాపోయారు. విద్యను అందించాల్సిన అధికారులు ప్రశ్నించిన వారిపై కేసులు నమోదు చేయడం అనైతిక చర్య అన్నారు. ఆదివాసీ సర్పంచ్ పైన కక్షపూరితంగా అక్రమ కేసులు పెడితే ఊరుకునేది లేదని ఆదివాసి సంఘాలు ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఆయన అధికారులను హెచ్చరించారు మండలంలోని చిరుతపల్లి గిరిజన ప్రాథమిక పాఠశాలలో 51 మంది విద్యార్థులు కూలీ చేసుకునే కుటుంబాలకు చెందిన నిరుపేద విద్యార్థులని ఇకనైనా అధికారులు విద్యార్థుల కోసం ఉపాధ్యాయుని నియమించి మెరుగైన విద్యను అందించాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట కనితి వెంకటకృష్ణ,అట్టం నాగేశ్వరరావు,నాగరాజు, పార్థు తదితరులు ఉన్నారు.






# రియల్ ఎస్టేట్ రారాజు.. మన హైదరాబాద్

## ముంబై తర్వాత హైదరాబాద్‌లోనే హైరైజ్ భవనాలు ఎక్కువ

## విప్లవాత్మక విధానాల అమలుతో అన్ని రంగాల్లో అభివృద్ధి

## ఫార్మా, ఐటీ, రియల్ ఎస్టేట్ రంగాల్లో తెలంగాణ దూకుడు

## రాష్ట్ర పురోగతిలో రియల్ ఎస్టేట్ రంగానిది ప్రత్యేక పాత్ర

## క్రెడాయ్ మహారాష్ట్ర ప్రతినిధులతో మంత్రి కేటీఆర్ మాటామంతీ

**విశాలభారతి,హైదరాబాద్ :**
ప్రపంచంలోనే అతిపెద్ద అమెజాన్ క్యాంపస్ ఎక్కడ ఉంది మీకు తెలుసా? గూగుల్ రెండో క్యాంపస్, యూఎస్ ఎఫ్‌డీఏ గుర్తింపు పొందిన ఫార్మా కంపెనీ ఎక్కడా ఉందో తెలుసా? ఇవన్నింటికి అంతర్జాతీయ ప్రమాణాలతో దూసుకుపోతున్న హైదరాబాద్ వేదికగా మారింది. గ్లోబల్ కంపెనీలకు కేంద్రంగా, ప్రపంచానికి వ్యాక్సిన్లను అందించే శక్తిగా నిలిచిన హైదరాబాద్ గొప్పతనాన్ని కళ్లరా చూడాలంటూ మహారాష్ట్ర నుంచి క్రెడాయ్ ప్రతినిధులకు మంత్రి కేటీఆర్ సూచించారు. హైదరాబాద్ పర్యటనకు వచ్చిన 240 మంది మహారాష్ట్ర రియల్ ఎస్టేట్ ప్రతినిధులతో ఆయన ప్రత్యేకంగా భేటీ అయ్యారు. టీ హబ్ వేదికగా జరిగిన ఈ సమావేశంలో క్రెడాయ్ తెలంగాణ, హైదరాబాద్ సారథ్యంలో చేపట్టిన ముఖాముఖిలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్లోబల్ సిటీగా మారుతున్న హైదరాబాద్ ఔన్నత్యాన్ని వివరిస్తూ ఇక్కడ చేపట్టిన ఇన్‌ఫ్రా ప్రాజెక్టులు, అమలు చేస్తున్న విప్లవవాత్మక విధానాలు, పాలసీలపై ప్రత్యేకంగా చర్చించారు. ముఖ్యంగా పారిశ్రామికంగా అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చెందిన హైదరాబాద్‌లో సీఎం కేసీఆర్ సారథ్యంలో చేపట్టిన ప్రణాళికలను వివరించారు. తాగు, సాగు నీటి సరఫరా, నిరంతర విద్యుత్, మెరుగైన రవాణా, వరల్డ్ క్లాస్ బిల్డింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ గురించి చర్చించారు. హైదరాబాద్ వేదికగా ప్రభుత్వం చేపట్టిన ఎన్నో కార్యక్రమాలు ప్రత్యక్షంగా, పరోక్షంగా రియల్ ఎస్టేట్ రంగంలో అగ్రస్థానంలో నిలిచేలా చేస్తుందన్నారు. ఎన్నో ఏళ్ల ఉద్యమాల తర్వాత ఆవిర్భవించిన తెలంగాణ... అనతి కాలంలో ఊహకందని రీతిలో అభివృద్ధిలో దూసుకుపోవడం వెనుక రహస్యాన్ని వివరించారు. సమర్థవంతమైన పాలకులు, ప్రజలకు సంక్షేమ పథకాలను అందించాలనే సంకల్పం కలిగిన నేతలతోనే సాధ్యం అవుతుందమైని మంత్రి కేటీఆర్ అన్నారు. ఇవాళ హైదరాబాద్ కేంద్రంగా విస్తరిస్తున్న అంతర్జాతీయ కంపెనీలు, ప్రవాహంలా వస్తున్న లక్షల రూపాయల పెట్టుబడులన్నీ కూడా దార్శనికత కలిగిన నాయకత్వంతోనే సాధ్యం అవుతున్నాయి. శనివారం క్రెడాయ్ తెలంగాణ, హైదరాబాద్ ఆధ్వర్యంలో హైదరాబాద్ పర్యటనకు వచ్చిన మహారాష్ట్ర క్రెడాయ్ ప్రతినిధులతో టీహబ్ వేదికగా మంత్రి కేటీఆర్ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రం ఏర్పాటైన తర్వాత తెలంగాణ వేదికగా చేపట్టిన అభివృద్ధి, పాలన సంక్షేమాలతోపాటు, పారిశ్రామీక విధివిధానాల సాధించిన విజయాలను వివరించారు. మహారాష్ట్రతో తనకున్న సాన్నిహిత్యాన్ని గుర్తు చేసుకున్నా మంత్రి కేటీఆర్... తెలంగాణ, మహారాష్ట్ర ప్రాంతాలకు మధ్య మానవ, ఆర్థిక, భౌగోళిక సంబంధాలు ప్రత్యేకంగా పేర్కొన్నారు. 1.14 తలసరి ఆదాయంలో ఉండేది. ప్రస్తుతం 3.17 తలసరి ఆదాయంతో ముందుకు వచ్చింది. జీఎస్డీపీలో 5.5లక్షల కోట్లు నుంచి 13.4 లక్షల కోట్లకు చేరిందన్నారు.




### వినూత్న పాలసీలతో తెలంగాణ దూకుడు


“ హైదరాబాద్ కేంద్రంగా అంతర్జాతీయ కంపెనీలు రావడం వెనుక ఇక్కడ అమలు చేస్తున్న వినూత్న పాలసీలే కారణం. అందులో టీఎస్ ఐపాస్, టీఎస్ బీపాస్ వంటి విధానాలను సమర్థవంతంగా అమలు చేయడంతోనే సాధ్యమైంది. ప్రస్తుతం హైదరాబాద్ కేంద్రంగా గూగుల్, అమెజాన్, నోవార్టిస్, సర్వీస్ ఇన్, యాపిల్, వన్ ప్లస్ వంటి ఎన్నో కంపెనీలు కార్యాకలాపాలు కొనసాగిస్తున్నాయంటే ఇక్కడ ఉన్న మౌలిక వసతులు, పారదర్శకమైన పాలసీలే కారణం. దేశంలోనే ఏ నగరం చేయనట్టుగా 100శాతం మురుగునీటిని శుద్ధీ చేసే టెక్నాలజీ కలిగి, మెరుగైన రవాణా సదుపాయాలతో అన్ని రంగాల్లో తెలంగాణ పెట్టుబడులను ఆకర్షిస్తోంది.” అని మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు.

### పరిచయం అక్కర్లేని నాయకుడు కేటీఆర్



తెలంగాణ ఏర్పాటైన అతి తక్కువ సమయంలో తనకున్న సమర్థవంతమైన నాయకత్వ పటిమతో అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకుని పరిచయం అక్కర్లేని వ్యక్తిగా మంత్రి కేటీఆర్ ఎదిగారు. ఆయన సారథ్యంలో పాలసీల రూపకల్పనలో ఎన్నో మార్పులు చోటుచేసుకున్నాయి. ముఖ్యంగా రియల్ ఎస్టేట్ రంగాన్ని అన్ని విధాలుగా సహకరిస్తూ దేశీయ మార్కెట్లోని హైదరాబాద్ నగరానికి ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చారు. అదేవిధంగా ఇక్కడ జరుగుతున్న అభివృద్ధిని కళ్లరా చూపెడుతూ ఎన్నో కంపెనీలతో పెట్టుబడులను తీసుకురావడంలో అహర్నిశలు కృషి చేస్తున్నారు. ప్రస్తుతం నిత్యం ఇండస్ట్రీకి అవసరమైన హామీలు, పాలసీలను ఆనతి కాలంలోనే సాకారం చేస్తూ ప్రత్యేక గుర్తింపు తీసుకువస్తున్నారు. - ప్రేంసాగర్ రెడ్డి, ప్రెసిడెంట్, క్రెడాయ్ తెలంగాణ

### కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణకు నవశకం



ఏదో ఒక రంగానికి పరిమితం కాకుండా రైతులకు ప్రాతినిధ్యం వహిస్తూనే... హైదరాబాద్ కనివినీ ఎరుగని రీతిలో అభివృద్ధి చెందింది. ప్రతి జిల్లాకు ఒక్క మెడికల్ కాలేజీని ప్రారంభించాలనే సంకల్పంతో... ఒక్క రోజే 9 జిల్లాల్లో మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేశారు. కేసీఆర్ హయాంలో ఎన్నో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకున్నాయి. హైదరాబాద్ నగరానికి పరిమితమైన ఐటీ రంగాన్ని గ్రామీణ ప్రాంతాలకు చేరవేసేలా టైర్ – 2 నగరాల్లో ఐటీ హబ్‌లను ఏర్పాటు చేసి స్థానికంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నారు. ఒకప్పుడు 50వేల కోట్లు ఉండే ఐటీ ఎగుమతులు 8ఏళ్ల కాలంలోనే 4.50లక్షల కోట్లకు చేరిందంటే కేవలం కేసీఆర్, కేటీఆర్ దార్శనికతతోనే సాధ్యమైంది. ఇవాళ మహానగరంలో ఇంటింటికి మంచినీరు అందించినా... పాతాళంలో ఉన్న నీటిని వందల మీటర్లు పైకి ఎత్తి... మహానగరానికి తరలించడంలో సమర్థవంతమైన కేసీఆర్‌తోనే సాధ్యమైంది. ఒకప్పటి ప్రభుత్వం ఏదో ఒక రంగానికి ప్రాతినిధ్యం వహిస్తూ హైదరాబాద్ సేవల పరిధిని ఒకే రంగానికి పరిమితం చేసేలా ప్రభుత్వ విధానాలు ఉండేవి. కానీ తెలంగాణ వచ్చిన తర్వాత అన్ని రంగాలను సమదృష్టితో ప్రాధాన్యత ఉద్యోగ, ఉపాధి అవకాశాలతోపాటు మెరుగైన సంక్షేమ ఫలాలను తెలంగాణ ప్రజలకు అందించేలా కృషి చేస్తున్నారు.
- రాజశేఖర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ, క్రెడాయ్ హైదరాబాద్



### టాక్ ఆఫ్ ద సిటీగా హైదరాబాద్

కొత్త రాష్ట్రంగా ఏర్పాటైన ఆనతి కాలంలోనే ప్రణాళికబద్ధమైన పాలసీలు, ప్రభుత్వ దూరదృష్టి, కేటీఆర్ లాంటి సమర్థులైన మంత్రుల సారథ్యంలో తెలంగాణ దూసుకుపోతుంది. మహారాష్ట్రలోని 24 నగరాల నుంచి ప్రాతినిధ్యం వహిస్తూ ఇక్కడికి 240 మంది ప్రతినిధులు హైదరాబాద్ స్టడీ కోసం ఏకగ్రీవంగా ఎంపిక చేసుకుని ముందుకు వచ్చాం. ఇక్కడ జరుగుతున్న అభివృద్ధి, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు నిర్మాణ రంగంలో చోటు చేసుకుంటున్న విప్లవాత్మక మార్పులను అధ్యయనం చేసేందుకు ఆసక్తితో ముందుకు వచ్చాం. ప్రస్తుతం ఐటీ, ఇండస్ట్రీ, ఎకనామీ శాఖలకు ప్రాతినిధ్యం వహిస్తూ హైదరాబాద్ నగరాన్ని టాక్ ఆఫ్ ద సిటీగా దేశం ముందు నిలబడేలా చేయడం వెనుక ఎంతో మేథోమథనం, మరెంతో దూరదృష్టితో కూడిన ప్లానింగ్ ఉంటుంది. మూడు రోజుల పర్యటనలో భాగంగా హైదరాబాద్ అభివృద్ధి, నిర్మాణ రంగంలో చేపట్టిన ప్రాజెక్టులు, విల్లాలు, భారీ భవంతులతోపాటు, హైరైజ్ ప్రాజెక్టులు, సోషల్ ఇన్ ఫ్రా ప్రాజెక్టులను గురించి తెలుసుకునే అవకాశం కల్పించిన క్రెడాయ్ తెలంగాణ, హైదరాబాద్ బృందానికి అభినందనలు. ముఖ్యంగా ఇక్కడ అమలు చేస్తున్న పాలసీలు, నిర్ణయాలను నేరుగా తెలుసుకునే అవకాశం ఈ స్టడీ టూర్ రూపంలో ప్రతినిధులందరికీ దక్కింది.
సునీల్ కొత్వాల్, వైస్ ప్రెసిడెంట్, క్రెడాయ్ మహారాష్ట్ర



### కేసీఆర్ సారథ్యంలో తెలంగాణ దూసుకుపోతుంది

విభజన తర్వాత సీఎం కేసీఆర్ హయాంలో విప్లవాత్మక పురోగతి సాధించింది. ముఖ్యంగా హైదరాబాద్ గ్రోత్ నమోదైంది. ఏదో ఒక రంగానికి పరిమితం కాకుండా అన్ని రంగాల్లో సుస్థిరమైన అభివృద్ధిని సాధిస్తూ... దేశంలోనే అతివేగంగా అభివృద్ధి చెందుతున్న నగరంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దారు. హైదరాబాద్ టీ హబ్, టీ వర్క్స్ వంటి ఎన్నో సంచనాలత్మక నిర్మాణాలతో 9 ఏళ్లలో ఎన్నో రంగాల్లో అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్నది. పట్టణీకరణ వేగంగా పెరుగుతున్న దేశాల్లో మహారాష్ట్ర ముందు వరుసలో ఉంది. 24గంటల కరెంట్, ఉచిత మంచినీరు, మెరుగైన నీటిపారుదల పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తూ వ్యవసాయం, పరిశ్రమలను సమర్థవంతంగా నిర్వహించుకునే సౌకర్యాలను కల్పిస్తున్నారు. సీఎం కేసీఆర్ హయాంలో బుల్లెట్ వేగంతో దూసుకుపోతున్న తెలంగాణ రాష్ట్రంలో నమోదైతున్న అభివృద్ధిని ప్రత్యక్ష చూసి తెలుసుకునే అవకాశం కల్పించిన క్రెడాయ్ కుటుంబ సభ్యులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు.
- ప్రమోద్. కె, ప్రెసిడెంట్ క్రెడాయ్ మహారాష్ట్ర







# అంగరంగవైభవంగా జరిగిన సైమా 2023 అవార్డ్స



సౌత్ ఇండియన్ ఇంటర్నేషనల్ మూవీ అవార్డ్స్ (సైమా)-2023 వేడుకలు దుబాయ్ వరల్డ్ ట్రేడ్ సెంటర్ వేదికగా అంగరంగ వైభవంగా జరిగాయి. సెప్టెంబరు 15, 16 తేదీల్లో నిర్వహించిన ఈ వేడుకలు తారలని ఒకచోటకి చేర్చింది. చలనచిత్ర పరిశ్రమలో గత ఏడాది అద్భుతమైన సహకారాన్ని అందించిన వారిని ఘనంగా సత్కరించింది. సైమా సెప్టెంబర్ 14న బిజినెస్ అవార్డ్స్ ని సత్కరించింది. 15న తెలుగు, కన్నడ పరిశ్రమల విజేతలకు అవార్డులు ప్రదానం చేయగా, 16న మలయాళం, తమిళ పరిశ్రమల విజేతలను సన్మానించారు. సైమా దక్షిణ భారత చలనచిత్ర పరిశ్రమలలోని చలనచిత్ర ప్రముఖులను అభినందించడానికి, అంతర్జాతీయ మార్కెట్లలో దక్షిణ భారతీయ చిత్రాలను ప్రోత్సహించడానికి ఒక వేదిక. సైమా వ్యవస్థాపకుడు విష్ణు వర్ధన్ ఇందూరి, అతని భార్య బృందా ప్రసాద్ ఈ వేడుకలో పాల్గొన్న కళాకారులు, సాంకేతిక నిపుణులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. విజేతలను అభినందించారు.

**'సైమా' 2023 అవార్డ్స్ విజేతల జాబితా:**

ఉత్తమ చిత్రం - సీతారామం (వైజయంతీ మూవీస్, సప్న సినిమాస్)
ఉత్తమ నటుడు - జూనియర్ ఎన్టీఆర్ - ఆర్ఆర్ఆర్
ఉత్తమ నటుడు(క్రిటిక్స్)- అడివి శేష (మేజర్)
ఉత్తమ నటి- శ్రీలీల ( ధమాకా )
ఉత్తమ నటి (క్రిటిక్స్) - మృణాల్ ఠాకూర్ (సీతారామం)
ఉత్తమ దర్శకుడు - ఎస్ఎస్ రాజమౌళి (ఆర్ఆర్ఆర్ )
ఉత్తమ నటుడు, సపోర్టింగ్ రోల్ - రాణా దగ్గుబాటి - భీమ్లానాయక్
ఉత్తమ నటి, సపోర్టింగ్ రోల్- సంగీత - మసూద
ఉత్తమ సంగీత దర్శకుడు : ఎంఎం కీరవాణి (ఆర్ఆర్ఆర్)
ఉత్తమ సాహిత్యం : చంద్రబోస్, ఆర్ఆర్ఆర్ (నాటు నాటు)
ఉత్తమ గాయకుడు : రామ్ మిర్యాల, డిజే టిల్లు
ఉత్తమ గాయిని మంగ్లీ ( జింతాక్, ధమాకా)
బెస్ట్ యాక్టర్, నెగిటివ్ రోల్ - సుహాస్ ( హిట్ 2)
ఉత్తమ పరిచయ నటుడు - అశోక్ గల్లా ( హీరో)
బెస్ట్ ప్రామెసింగ్ న్యూకమర్ -బెల్లంకొండ గణేష్ ( స్వాతిముత్యం)
ఉత్తమ పరిచయ నటి -మృణాల్ ఠాకూర్ ( సీతారామం)
ఉత్తమ పరిచయ దర్శకుడు - వశిష్ట ( బింబిసార)
ఉత్తమ పరిచయ నిర్మాత- శరత్, అనురాగ్ ( మేజర్)
ఉత్తమ సినిమాటోగ్రాఫర్- సెంథిల్ ( ఆర్ఆర్ఆర్)
ఉత్తమ హాస్య నటుడు- శ్రీనివాస్ రెడ్డి ( కార్తికేయ 2)
ఫ్లిప్‌కార్ట్ ఫాషన్ యూత్ ఐకాన్ : శ్రుతి హాసన్
సెన్సేషన్ అఫ్ ది ఇయర్ : కార్తికేయ 2













# మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి' రామ్ చరణ్ ప్రశంసలు

యంగ్ టాలెంటెడ్ హీరో నవీన్ పొలిశెట్టి, స్టార్ హీరోయిన్ అనుష్క శెట్టి జంటగా నటించి రీసెంట్ గా పాన్ ఇండియా స్థాయిలో ప్రేక్షకుల ముందుకొచ్చింది క్లీన్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్ 'మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి'. ఈ సినిమా రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు యూఎస్ లోనూ మంచి వసూళ్లు సాధిస్తోంది. ఈ మూవీకి ఆడియెన్స్ తో పాటు సెలబ్రిటీల అప్రిషియేషన్స్ దక్కుతున్నాయి. 'మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి' సినిమా ఇప్పటికే మెగాస్టార్ చిరంజీవి, మహేశ్ బాబు, రవితేజ, దర్శకధీరుడు ఎస్ఎస్ రాజమౌళి, స్టార్ డైరెక్టర్స్ మారుతి, వంశీ పైడిపల్లి, స్టార్ హీరోయిన్ సమంత మెప్పుపొందగా..తాజాగా మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ 'మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి' సినిమాపై ప్రశంసలు కురిపించారు. రామ్ చరణ్ ట్వీట్ చేస్తూ ఇప్పుడే మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి సినిమా చూశాను. సినిమా ఆద్యంతం సరదాగా నవ్వులు పంచుతూ సాగింది. నవీన్ తన కామెడీ టైమింగ్ తో ఆకట్టుకోగా, అనుష్క తన ఛార్మింగ్ తో ఆకర్షించింది. వీరిద్దరి జోడి ఈ సినిమాలో పర్ఫెక్ట్ గా కుదిరింది. దర్శకుడు మహేశ్ బాబు. పి. నిర్మాణ సంస్థ యూవీ క్రియేషన్స్, ఇతర టీమ్ అందరికీ హ్యూజ్ కంగ్రాట్స్ చెబుతున్నా. అని పేర్కొన్నారు. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ ట్వీట్ కు హీరో నవీన్ పోలిశెట్టి రిప్లై ఇస్తూ మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి సినిమాకు మీరు ఇచ్చిన ప్రశంసలు చూసి మాకు ఇప్పటికే పండగ మొదలైందని అనిపిస్తోంది. సినిమా మీకు నచ్చినందుకు హ్యాపీగా ఉంది. ఈ ఫెస్టివల్ వీకెండ్ కు సరిపోయేంత బూస్ట్ ఇచ్చారు. థ్యాంక్యూ సో మచ్. అని కృతజ్ఞతలు తెలిపారు.



# 18న 'స్కంద' నుంచి కల్ట్ మామా సాంగ్

బ్లాక్‌బస్టర్ మేకర్ బోయపాటి శ్రీను, ఉస్తాద్ రామ్ పోతినేని క్రేజీ పాన్ ఇండియా ప్రాజెక్ట్ 'స్కంద-'ది ఎటాకర్ ట్రైలర్‌కు దేశవ్యాప్తంగా ట్రెమండస్ రెస్పాన్స్ రావడంతో సినిమా పై అంచనాలు ఆకాశాన్ని తాకాయి. ట్రైలర్‌లో రామ్‌ని రెండు డిఫరెంట్ లుక్‌లలో చూపించగా, సెకండ్ లుక్ అందరినీ ఆశ్చర్యపరిచింది. ట్రైలర్ రామ్ యాక్షన్-ప్యాక్డ్ అవతార్ లో ప్రజెంట్ చేయగా, సెప్టెంబర్ 18న విడుదల కానున్న నాల్గవ పాట కల్ట్ మామాలో రామ్ అద్భుతమైన డ్యాన్స్ లు ఆలరించబోతున్నాయి. ఈ పాటలో ఊర్వశి రౌతేలా కూడా సందడి చేయనున్నారు. పాట అనౌన్స్ మెంట్ పోస్టర్‌లో రామ్ మునుపెన్నడూ లేని విధంగా రగ్గడ్, మ్యాసీ అవతార్‌లో కనిపించారు, ఇందులో ఊర్వశి రౌతేలా మెరిసే దుస్తులలో సూపర్-హాట్‌గా కనిపిస్తుంది. బ్యాక్‌గ్రౌండ్ డ్యాన్సర్‌లు అసాధారణమైన మేకప్‌తో భయపెడుతున్నారు. కల్ట్ మామా, అతని కల్ట్ మానియాను చూడటానికి మనం మరో రెండు రోజులు వేచి ఉండాలి. ఎస్ థమన్ ఈ చిత్రానికి బ్లాక్ బస్టర్ ఆల్బమ్ అందించారు. మొదటి మూడు పాటలకు అద్భుతమైన స్పందన వచ్చింది. శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్ బ్యానర్‌పై శ్రీనివాస చిట్టూరి నిర్మించిన ఈ చిత్రం రామ్‌కు ఎక్స్ పెన్సీవ్ మూవీ. శ్రీలీల కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో సాయి మంజ్రేకర్ కీలక పాత్రలో కనిపించనున్నారు.

# హాయ్ నాన్న ఫస్ట్ సింగిల్



నేచురల్ స్టార్ నాని హోల్సమ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'హాయ్ నాన్నా' మేకర్స్ నిన్న ఫస్ట్ సింగిల్ సమయమా ప్రోమోతో అలరించారు. ఈ రోజు, ఇష్టమైన వారందరికీ కోసం పాడుకునే పాటగా ఉండబోతున్న లిరికల్ వీడియోను విడుదల చేశారు. సమయమా మనసుని ఆకట్టుకునే మోడ్రన్ టచ్ వున్న బ్యూటీఫుల్ సాంగ్. అనంత శ్రీరామ్ లిరిక్స్ తన ఎక్సయిట్మెంట్ ని ఆపుకోలేని హీరో కథని చెబుతూ, తన సంతోషాన్ని వ్యక్తపరుస్తుంది. ఆర్కెస్ట్రేషన్, బేస్ ట్రాక్ గిటార్ బీట్స్ ఎక్స్ టార్డినరిగా వున్నాయి. ట్యూన్, ప్రొగ్రషన్ కట్టిపడేస్తున్నాయి. అనంత శ్రీరామ్ లిరిక్స్ తో అందరి దృష్టిని ఆకర్షించారు. నాని, మృణాల్ ఠాకూర్ అద్భుతమైన కెమిస్ట్రీతో విజువల్స్ మరింత ఆకర్షణీయంగా ఉన్నాయి.

# అక్టోబర్ 13న 'జీ5'లో 'ప్రేమ విమానం'

భారీ బడ్జెట్స్‌తో వైవిధ్యమైన సినిమాలను నిర్మిస్తోన్న ప్రముఖ నిర్మాణ సంస్థ అభిషేక్ పిక్చర్స్, జీ 5 బ్యానర్స్ రూపొందిస్తోన్న 'పేమ విమానం' అనే వెబ్ ఫిల్మ్ అక్టోబర్ 13న ప్రేక్షకులను మెప్పించటానికి సిద్ధమైంది.ఈ ఫీల్ గుడ్ ఎంటర్‌టైనింగ్ వెబ్ ఫిల్మ్ రిలీజ్ డేట్‌కు సంబంధించిన అధికారిక ప్రకటనను మేకర్స్ విడుదల చేశారు. విమానం ఎక్కాలని కలలు కనే ఇద్దరు చిన్న పిల్లలు .. కొత్త జీవితం కోసం విమానం ఎక్కి ఎక్కడికైనా వెళ్లిపోవాలనుకునే ప్రేమ జంట.. వీరితో ముడిపడిన జీవితాల్లో జరిగిన ఘటనలు.. వారి ప్రయాణంలో వచ్చే మలుపులు, సంతోషాలు, బాధలు, నవ్వులు ఇలా అన్నీ కూడా ప్రేక్షకులను మెప్పించేలా ఉంటాయి. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్, టీజర్ సినిమా ఆసక్తిని పెంపొందించాయి.



Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.